



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 91 | శనివారం 22 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 91 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 SATURDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00


# కర్ణాటక సీఎం మార్పు అంశం... కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్

- ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారన్న డీకే శివకుమార్
- గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలో లేదని ఉద్ఘాటన
- కాంగ్రెస్ పార్టీ 140 మంది ఎమ్మెల్యేలు నా వారే అంటూ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. ఐదేళ్ల పాటు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఆయనకు తాము పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలోనే లేదని ఆయన అన్నారు. ఎవరో కొంతమంది మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు కూడా తనవారే అని ఆయన వ్యాఖ్యానించారు.త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సిద్ధరామయ్య చెప్పారని, ఈ నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిశారని ఆయన అన్నారు. వారు మంత్రి పదవుల కోసమే కలిసి ఉంటారని, అది సహజమేనని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మంత్రి పదవి కోసం వారు ముఖ్యమంత్రిని కూడా కలిశారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు తమంతట తామే వెళ్లారని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవులకు అర్హులేనని, వారికి ఏ బాధ్యత అయినా అప్పగించవచ్చని శివకుమార్ అన్నారు. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారని, ఆయనకు తాను శుభాకాంక్షలు చెబుతున్నానని అన్నారు. మేమంతా కలిసి పనిచేస్తామని అన్నారు.కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. డీకే శివకుమార్ వర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టడంతో తాజాగా మరోసారి కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన వర్గం కోరుకుంటోంది. ఈ మేరకు అధిష్ఠానంపై ఒత్తిడి తేవడానికి ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేల బృందం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

**సీఎం మార్పు ప్రచారాన్ని కొట్టిపారేసిన సుర్జేవాలా**

నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ్?దీప్ సుర్జేవాలా తోసిపుచ్చారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ చేస్తున్న దుష్ప్రచారమని ఆయన ఆరోపించారు. సిద్ధరామయ్య, శివకుమార్‌లతో తాను చర్చలు జరిపానని కూడా ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మార్పు అంటూ పార్టీకి చెందిన వారెవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆయన హెచ్చరించారు.

**స్పందించిన సిద్ధరామయ్య**

నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం మాత్రమే నిర్ణయం తీసుకుంటుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఖర్గే, గాంధీల నిర్ణయమే శిరోధార్యమని అన్నారు. అధిష్ఠానం మాటకు తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉంటామని తెలిపారు. మరోవైపు, ఈరోజు ఉదయం సిద్ధరామయ్య పార్టీ అధినేత ఖర్గేకు ఫోన్ చేశారు. నిత్యం ముఖ్యమంత్రి మార్పు అంశంపై మాట్లాడుతుండటం రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని ఆయన వివరించారు. ఈ అంశానికి తెరదించుతామని ఖర్గే ఆయనకు హామీ ఇచ్చారు.

## ఆధార్ కార్డు చూపించి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేసిన నారా భువనేశ్వరి



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి కుప్పం పర్యటనలో సామాన్య మహిళగా మారి అందరినీ ఆశ్చర్యపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. తన పర్యటనలో భాగంగా శాంతిపురంలోని నివాసం నుంచి తుమ్మిసి గ్రామానికి వెళ్లేందుకు ఆమె ఆర్టీసీ బస్సులో ఎక్కారు. మిగతా మహిళల మాదిరిగానే తన ఆధార్ కార్డును కండక్టర్‌కు చూపించి ఉచిత టికెట్‌ను పొందారు. ఈ పథకం ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే.బస్సు ప్రయాణ సమయంలో భువనేశ్వరి తన పక్కన ఉన్న మహిళా ప్రయాణికులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ప్రభుత్వ పథకం ఎలా ఉందని, ఉచిత ప్రయాణం ద్వారా ఎంత లబ్ధి పొందుతున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు. మహిళలు ప్రభుత్వ నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేయగా, వారి అభిప్రాయాలను ఆమె సావధానంగా విన్నారు. తన పర్యటనలో భాగంగా, నారా భువనేశ్వరి తుమ్మిసి పెద్ద చెరువు వద్ద ఏర్పాటు చేసిన 'జలహారతి' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆమె అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కుప్పం ప్రాంత ప్రజల దశాబ్దాల కలను చంద్రబాబు నెరవేర్చారని అన్నారు. తాగు, సాగునీటి కష్టాలను తీర్చేందుకు ఎంతో శ్రమించి కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదేనని కొనియాడారు. కుప్పంలో నీటి కరవు అనే మాటే వినిపించకూడదన్నది ఆయన లక్ష్యమని, రాష్ట్రంలోని రైతులందరికీ సాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.కేవలం నీటిపారుదలకే పరిమితం కాకుండా, కుప్పం పారిశ్రామిక ప్రగతికి కూడా చంద్రబాబు బాటలు వేశారని భువనేశ్వరి వివరించారు. ఈ ప్రాంతానికి సుమారు రూ. 23,000 కోట్ల పెట్టుబడులతో ఏడు పరిశ్రమలను తీసుకొచ్చారని, వీటిలో మూడు పరిశ్రమలు ప్రత్యేకంగా మహిళల అభివృద్ధి, ఉపాధి కోసమే కేటాయించారని పేర్కొన్నారు. పరిశ్రమలతో పాటు పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కుప్పం ప్రజల ఆశీస్సులు చంద్రబాబుకు ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

## కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి: సీఎం చంద్రబాబుకు జగన్ లేఖ

- ఏపీ ప్రయోజనాలను కాపాడాలని విజ్ఞప్తి
- ట్రైబ్యునల్ ముందు ప్రభుత్వ వాదనలు బలహీనంగా ఉన్నాయని విమర్శ
- తెలంగాణ డిమాండ్లు, ఆల్మట్టి ఎత్తు పెంపుపై తీవ్ర ఆందోళన
- ఒక్క టీఎంసీ నీరు తగ్గినా టీడీపీ ప్రభుత్వానిదే బాధ్యత అని హెచ్చరిక



అమరావతి: కృష్ణా నదీ జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్-%××% (కేడబ్ల్యూడీటీ-%××%) ముందు త్వరలో జరగనున్న విచారణలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో 763 టీఎంసీల నీటిని తమ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని జగన్ ప్రస్తావించారు. ట్రైబ్యునల్ ఈ డిమాండ్‌కు అంగీకరిస్తే ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తన తుది వాదనలను బలంగా వినిపించి, ఏపీకి జరగబోయే నష్టాన్ని నివారించాలని సూచించారు.ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడటంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని జగన్ ఆరోపించారు. "ప్రభుత్వం ట్రైబ్యునల్ ముందు బలహీనమైన వాదనలు వినిపిస్తోంది. రాయలసీమ ప్రాజెక్టుల విషయంలోనూ ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యంగా ఉంది" అని లేఖలో పేర్కొన్నారు.ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519.16 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచేందుకు అవసరమైన భూసేకరణకు కర్ణాటక ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వ వైఖరి సరిగా లేకపోవడం వల్లే పొరుగు రాష్ట్రాలు ఏపీకి నష్టం కలిగించే చర్యలు తీసుకుంటున్నాయని విమర్శించారు. 1996లో చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచే పనులు మొదలయ్యాయని, అప్పుడు రైతులు, ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేసినా ఆయన పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఆల్మట్టి ఎత్తు పెంపునకు బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ అనుమతి ఇచ్చిందని, 2014లో కూడా టీడీపీ ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని ఆరోపించారు."ఈ కీలక తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరించి, కృష్ణా జలాలపై మన హక్కులను కాపాడాలి. బచావత్ ట్రైబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర జలాల్లో ఒక్క టీఎంసీ తగ్గినా, అందుకు టీడీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని జగన్ తన లేఖలో స్పష్టం చేశారు.

## మామిడి రైతులను కూటమి ప్రభుత్వం మోసం చేసింది: రోజా

- కూటమి ప్రభుత్వం, మోసం కవల పిల్లలని ఎద్దేవా చేసిన రోజా
- మామిడి రైతులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపణ
- ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన రూ.360 కోట్లను ఇప్పించడంలో సర్కారు విఫలమైందని మండిపాటు



అమరావతి: కూటమి ప్రభుత్వం, మోసం రెండూ కవల పిల్లల్లా మారిపోయాయని, అన్నం పెట్టే రైతులను చంద్రబాబు సర్కారు దారుణంగా మోసం చేస్తోందని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శించారు. మామిడి రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, దీనివల్ల సుమారు 45 వేల మంది రైతులు రూ.180 కోట్లు నష్టపోయారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు.అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మామిడి రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మాజీ సీఎం జగన్ వారిని ఆదుకునేందుకు పర్యటనకు సిద్ధమయ్యారని రోజా గుర్తుచేశారు. దీంతో భయపడిన కూటమి ప్రభుత్వం, హడావుడిగా 4.50 లక్షల టన్నుల తోతాపురి మామిడిని ఫ్యాక్టరీలకు తరలించిందని పేర్కొన్నారు. అప్పుడు కిలో మామిడికి ప్రభుత్వం రూ.4, ఫ్యాక్టరీలు రూ.8 కలిపి మొత్తం రూ.12 చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.నెలలు గడిచాక, రైతు సంఘాలు ఆందోళన చేయడంతో ప్రభుత్వం తన వాటా రూ.180 కోట్లు విడుదల చేసిందని, కానీ ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన రూ.360 కోట్లు మాత్రం ఇప్పటికీ చెల్లించలేదని రోజా విమర్శించారు. పైగా, ఫ్యాక్టరీ యాజమాన్యాలు హామీ ఇచ్చినట్లు కిలోకు రూ.8 బదులుగా, కేవలం రూ.3 నుంచి రూ.4 మాత్రమే చెల్లిస్తున్నాయని రైతులు తన వద్ద ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, ఫ్యాక్టరీల నుంచి రైతులకు కిలోకు రూ.8 చొప్పున రావాల్సిన రూ.360 కోట్లను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. రైతుల న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని రోజా స్పష్టం చేశారు.

## నా ఆస్తులు జప్తు చేయడం ధర్మం కాదు: కోర్టులో చెవిరెడ్డి ఆవేదన

- లిక్కర్ స్కాంలో ఆస్తుల జప్తుపై స్పందించిన చెవిరెడ్డి
- మద్యం వ్యాపారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ
- వారసత్వ ఆస్తులను జప్తు చేయడం ధర్మం కాదని వ్యాఖ్య



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో తన ఆస్తులను, తన కుటుంబ ఆస్తులను జస్తు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని ఇవ్వడంపై వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుంభకోణంతో తనకు ఎలాంటి ప్రమేయం లేదని, ఒక్క రూపాయి కూడా మద్యం వ్యాపారం ద్వారా సంపాదించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈరోజు విజయవాడ ఏసీబీ కోర్టులో ఈ మేరకు ఆయన తన వాదన వినిపించారు."నాకు లిక్కర్ వ్యాపారంతో ఎటువంటి సంబంధం లేదు. నేను సంపాదించిందంతా రియల్ ఎస్టేట్ ద్వారానే. కష్టపడి సంపాదించిన నా ఆస్తులను లిక్కర్ ద్వారా సంపాదించినట్లు ఆరోపించడం బాధాకరం. వందల ఏళ్లుగా మా కుటుంబానికి సంక్రమించిన వారసత్వ ఆస్తులను అటాచ్‌మెంట్ చేయడం ధర్మం కాదు" అని చెవిరెడ్డి అన్నారు.ఈ కేసుల వల్ల తన కుటుంబం మొత్తం చిన్నాభిన్నమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను మాట్లాడకపోతే నిజంగానే తప్పు చేశానని ప్రజలు అనుకుంటారని, అందుకే వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. "కూటమి ప్రభుత్వం సంతృప్తి చెందే వరకు నన్ను జైలులో ఉంచినా భయపడను. ఎన్ని రోజులైనా జైలులో ఉండటానికి సిద్ధంగా ఉన్నాను" అని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు.

# పత్తి కొనుగోలు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు



గుంటూరు, నవంబరు 21 గుంటూరు జిల్లాలో రైతులకు ఇబ్బంది లేకుండా సిసిఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు సజావుగా జరిగేలా పూర్తిస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. శుక్రవారం మేడికొండూరు మండలం డోకుపర్రు గ్రామంలోని శ్రీ విజయ వెంకటేశ్వర కాటన్ మిల్స్ లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తనిఖీ చేశారు. రైతుల నుంచి పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి తేమశాతం పరిశీలన, లాట్ జనరేషన్, సేల్స్ ఇన్వాయిస్ విధానం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల పనితీరు, పత్తి దిగుబడులు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. పలువురు పత్తి రైతులు కలెక్టర్ తో మాట్లాడుతూ జిల్లా నల్లరేగడి ప్రాంతం కావడం వలన తేమ శాతాన్ని 12 నుంచి 18 శాతం కు పెంచాలని కోరారు. కపాస్ కిసాన్ యాప్ సర్వర్ స్లోగా ఉండటం వల్ల స్లాట్ బుకింగ్ లో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న తేదీ రోజు కొనుగోలు కేంద్రం వద్ద రద్దీ కారణంగా సరుకు అన్లోడ్ చేయలేకపోతే తదుపరి రోజు స్లాట్ బుకింగ్ ఇబ్బంది అవుతుందని దీనితో వాహనాల కిరాయి వెయిటింగ్ చార్జీ పెరిగిపోతుందన్నారు. స్లాట్ బుకింగ్ తేదీ నుంచి కనీసం 48 గంటలు వరకు అన్లోడింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం రైతుల నుంచి సీసీఐ కేంద్రాల ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలుకు వ్యవసాయ, మార్కెటింగ్, సిసిఐ అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు తీసుకున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు 8 నుంచి 12 శాతం లోపు తేమ ఉండేలా, పూర్తిస్థాయిలో గ్రేడింగ్ చేసిన పత్తిని తీసుకొని రావాలని గ్రామస్థాయిలో వ్యవసాయ సహాయకులతో విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రైతుల కోరినట్టు తేమ శాతాన్ని 18 శాతం కు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందని వీటిపై ఆదేశాలు రావాల్సి ఉందన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని, స్లాట్ బుకింగ్ చేసుకున్న రోజు అనివార్య కారణాలవల్ల పత్తి అన్లోడింగ్ జరగకపోతే తదుపరి రోజు వరకు అన్లోడింగ్ కి అవకాశం కల్పించాలని సిసిఐ అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగంకు తెలియజేస్తే వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం నాలుగు కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని, త్వరలోనే మరిన్ని కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఏడి సత్యనారాయణ చౌదరి, సెక్రటరీ శివశంకర్ రెడ్డి, సీసీఐ బయ్యర్ ఉమామహేశ్వరరావు, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



# ధాన్యం సేకరణ బృందాలు సిద్ధంగా ఉండాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల)బాపట్ల,నవంబర్ 21ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తి ప్రణాళికతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ధాన్యం సేకరణ ప్రక్రియపై జిల్లా, మండలం, సచివాలయాల స్థాయి అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.రైతుల పండించిన ధాన్యం సేకరించడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. వ్యవసాయశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతుల ఇళ్లకు వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఒక్కొక్కరు 30 ఇళ్లను ఎంపిక చేసుకుని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులకు వివరించాలన్నారు. ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందనే విషయాలపై రైతులలో చైతన్యం తీసుకురావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చక్కని ప్రణాళిక రూపొందించాలన్నారు. ఆమేరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో ఎన్ని ఎకరాలలో ధాన్యం పంట సాగు చేశారో, ఎంత ధాన్యం ఉత్పత్తి జరుగుతుందో.. ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు. ఆర్ ఎస్ కె లకు ఏ రోజు ఎంతమంది రైతులు ధాన్యం విక్రయించడానికి వస్తారో ప్రణాళికలతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో 2.16 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారని ప్రాథమిక సమాచారం ఉందన్నారు. వారి కొరకు 117 ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. టార్పాలిన్ పట్టలు, గోనె సంచులు సిద్ధం చేసుకోవాలన్నారు. రైస్ మిల్లులు వివరాలు అందుబాటులో ఉండాలన్నారు. రైతుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ కల్టివేట్ యాప్ అమల్లోకి తీసుకురానున్నదని చెప్పారు. సాగు దిగుబడి లక్ష్యంతో పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. రైతులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు.రైతుల నుంచి ధాన్యం సేకరణ కోసం ధాన్యం సేకరణ బృందాలు సిద్ధంగా ఉండాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట తెలిపారు. జిల్లాలో 260 ఆర్ఎస్ కె లు ఉన్నాయని, వాటిలో 117 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 60 తేమ యంత్రాలు సిద్ధంగా ఉంచామని, 73 మిల్లులను ఎంపిక చేశామన్నారు. 13 లక్షల గోనె సంచులు ధాన్యం కొనుగోలుకు సిద్ధం చేశామన్నారు. అవసరమైతే సమకూర్చుకోవాలన్నారు.




ధాన్యం తరలించే వాహనాలకు జిపిఎస్ అనుసంధానించాలన్నారు. అక్రమాలకు తావులేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి అమీర్ బాషా, సంస్థ జిఎం శివపార్వతి, వ్యవసాయ శాఖ డిడి అన్నపూర్ణ, సచివాలయాల కోఆర్డినేటర్ యశ్వంత్, ఆర్ డి ఓ లు, మండల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవరుచుకోవాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వి.వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల)బాపట్ల,నవంబర్ 21 మానవ జీవితంలో ఎత్తుపల్లాలు సహజమని, ఉన్నత స్థితిలో ఉన్నప్పుడు పొంగిపోకుండా, పతనావస్థకు చేరుకున్నప్పుడు కృంగిపోకుండా స్థిరంగా ఉండాలని, ఆశను వదులుకోకుండా లక్ష్య సాధన కోసం అనునిత్యం ప్రయత్నిస్తూనే ఉండాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వి.వినోద్ కుమార్ అన్నారు. వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న దీక్షారంభం-2025 కార్యక్రమానికి 11 వ రోజు సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన నూతన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కేవలం కలలు కని ప్రయోజనం లేదని, వాటిని సాధించడానికి కట్టుబడి ఉండాలన్నారు. తమకు ఆసక్తి ఉన్న మరియు ఇష్టపడే వృత్తిని ఎంచుకోవాలని, ఆ రంగంలో విజయం సాధించడానికి చక్కని ప్రణాళికను రూపొందించుకొని ప్రయత్నించాలని, దీక్షా దక్షతలు, క్రమశిక్షణ తప్పనిసరిగా విజయ తీరాలకు చేరుస్తాయన్నారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి వారి సందేహాలను నివృత్తి చేస్తూ తన కుటుంబ నేపథ్యాన్ని, తాను ఐ.ఏ.ఎస్. అధికారిని కావాలని తీసుకున్న నిర్ణయం వెనుక పడ్డ మానసిక సంఘర్షణని, దానిని సాధించడంలో తన తల్లిదండ్రులు తన కు ఇచ్చిన ప్రోత్సాహాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. పవిత్రమైన వైద్య వృత్తిని సైతం వదులుకొని, ప్రతి ఒక్కరికి సేవ చేసే అవకాశముందని భావించి సివిల్ సర్వీసెస్ పరీక్షలకు కష్టపడి చదివి మొదటి ప్రయత్నంలోనే ఐ.ఏ.ఎస్. సాధించానని తెలిపారు. నాయకత్వ లక్షణాలు మరియు నిర్వహణా నైపుణ్యాలు కేవలం సివిల్ సర్వెంట్లకు మాత్రమే ఉంటాయని భావించకూడదని, ప్రతి విద్యార్థి వాటిని అలవరుచుకోవాలని, ఆ లక్షణాలే ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. తొలుత నూతన విద్యార్థులను ఆయన అభినందించారు. అకడమిక్ మేటర్స్ ఇన్చార్జి అధికారి డా. లాల్ అహమద్ మొహమ్మద్ బి.యస్సీ (ఆనర్స్) ఏ.జి. కోర్సు పాఠ్యాంశాలను, క్రెడిట్ సమయాలను మరియు 6 వ డీన్స్ కమిటీకి సంబంధించిన అన్ని అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. చివరిగా కలెక్టర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా. పి.ప్రసూన రాణి, ప్రొఫెసర్లు డా. యం. శ్రీరేఖ, డా. యం సంధ్య, బోధన మరియు బోధనేతర సిబ్బంది, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.




# ఈవీఎం యంత్రాలు భద్రం




రాయల్ జర్నలిజం (బాపట్ల)బాపట్ల,నవంబర్ 21 ఈవీఎం యంత్రాలు భద్రంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఈవీఎం గోదాములను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల అనుసరించి ఈవీఎం గోదాముల భద్రతను ఆయన పరిశీలించారు. సీసీ కెమెరాలు పని తీరుపై ఆరా తీశారు. పోలీసుల భద్రతను పరిశీలించారు. ఏలాంటి సమస్యలు రాకుండా భద్రత చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, తహసిల్దార్ సలీమా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు ఉన్నారు.




# ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఎన్.సి.సి డే వేడుకలు



రాయల్ జర్నలిజం (బాపట్ల)బాపట్ల,నవంబర్ 21 క్రమశిక్షణతో కెరీర్ ఏర్పరచుకునేందుకు ఎన్.సి.సి తోడ్పడుతుందని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల లో ఎన్.సి.సి, డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు పాల్గొని,గౌరవ వందనం స్వీకరించారు. ఈ నెల చివరి ఆదివారం ఎన్.సి.సి డే ని పురస్కరించుకుని శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్.సి.సి డే కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.దేశభక్తి న్యాయకత్వ లక్షణాల్ని పెంపొందించుకోవడానికి ఎన్ సి సి ఎంతో ఉపయుక్తమన్నారు. ఎన్.సి.సి లో చేరడం వలన విద్యార్థి దశలోనే క్రమశిక్షణ కలిగి ఉంటారని, సాధారణ విద్యార్థులకు ఎన్.సి.సి లో చేరిన విద్యార్థుల కు చాలా వ్యత్యాసం ఉంటుందన్నారు.యువత పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాల్లో పాల్గొంటేనే జాతి నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.అనంతరం క్యాడెట్స్ కర్రసాము, పిరమిడ్ ఫార్మేషన్, డాన్స్, చేశారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రెసిడెంట్ 2 చంద్ర శేఖర్, జాయింట్ సెక్రటరీ వెంకయ్య చౌదరి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ఐ హరిత,హెచ్ ఓ డి వెంకటేశ్వరి, హెచ్ ఓ డి మహాలక్ష్మి, హెచ్ ఓ డి సువర్ణ కుమారి, ఎన్ సి సి కేర్ టేకర్ నవ భాను, క్యాడెట్స్ పాల్గొన్నారు.




# శ్రీచాళుక్య కుమార రామ భీమేశ్వరాలయంలో రుడా చైర్మన్ బొడ్డు ప్రత్యేక పూజలు



(పెద్దాపురం, :

పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర ఆలయంలో రుడా చైర్మన్, రాజానగరం టిడిపి నియోజక వర్గ ఇంచార్జి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరి శుక్రవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన రుడా చైర్మన్ కు ఆలయ కార్యనిర్వాహనాధికారి బళ్ళ నీలకంఠం, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీశ్ మోహన్ ల ఆధ్వర్యంలో ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన భీమేశ్వర స్వామిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక అమావాస్య మరుసటి రోజు అయిన పోలి పాడ్యమి సందర్భంగా ఆయన శివుని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నంది మండపంలో వెంకట రమణ చౌదరికి పండితాశీర్వచనాలు అందించి స్వామివారి, అమ్మవారి చిత్రపటాన్ని, ప్రత్యేక ప్రసాదాన్ని అందించి గౌరవించారు. ఈ పూజల్లో ఆలయ అధికారులు, సిబ్బంది, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్" ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డుల ఏర్పాటు



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 21 : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంచే దిశగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ముందుకొచ్చింది. సంస్థ ఆధ్వర్యంలో బాపట్ల%-%గుంటూరు రహదారిలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ ఇటీవల బాపట్ల పరిసర ప్రాంతాల్లో ప్రమాదాలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నదని తెలిపారు. ప్రమాదాలను తగ్గించేందుకు, ప్రయాణికుల్లో జాగ్రత్తలు తీసుకోవాలనే అవగాహన కల్పించేందుకు తమ సభ్యుల సహకారంతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ బోర్డును ఆర్గనైజేషన్ సభ్యుడు పులిపాటి అమ్మయ్య ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో బాపట్ల%-%కర్లపాలెం, సూర్యలంక%-%బాపట్ల, బాపట్ల%-%చీరాల రహదారులపై కూడా మరిన్ని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రాణాలను రక్షించేందుకు పోలీసులు చేస్తున్న కృషికి తోడుగా తమ సంస్థ ప్రజాసేవలో ముందుండి పనిచేస్తుందని గోపి అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, షేక్ సుభాని, బీమా కోటేశ్వరరావు, ఏసోబు, తన్నీరు గోపి, బండ్రెడ్డి అంకమ్మరావు, పెద్దమళ్ళు శ్రీకాంత్, నరాలశెట్టి సుబ్బారావు, బోట్టు కృష్ణ, యాసం రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికుడి చివరి కోరిక నెరవేరకపోవడం బాధాకరం

## కూనపురెడ్డి ఉమామహేశ్వరరావు కుటుంబానికి జనసేన అండగా



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 21 : బాపట్ల నియోజకవర్గంలోని కొండుబొట్లు వారిపాలెం గ్రామానికి చెందిన జనసైనికుడు కూనపురెడ్డి ఉమామహేశ్వరరావు క్యాన్సర్ వ్యాధితో కన్నుమూశారు. జీవితాంతం జనసేన సిద్ధాంతాలపై విశ్వాసం కలిగిన ఆయన చివరి కోరికగా పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఒక్కసారైనా కలిసి ఆశీర్వాదం పొందాలని కోరుకున్నారు. అయితే ఆ కోరిక నెరవేరకుండానే ఆయన మరణించటం స్థానిక జనసైనికుల్లో విషాదాన్ని నింపింది. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకుడు విన్నకోట సురేష్, వారి కుమారుడి విద్యా బాధ్యతను పూర్తిగా భుజాన వేసుకున్నారు. అలాగే నల్లమోతు వారిపాలెం జనసేన నాయకుడు గరిగంటి సుధీర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గరిగంటి శ్రీనివాసరావు కలిసి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.“పార్టీ కోసం నిబద్ధతతో పని చేసిన కార్యకర్తకు సేవ చేయడం మా బాధ్యత. ఉమామహేశ్వరరావు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం” అని జనసేన నాయకులు తెలిపారు. నిజాయితీగా పని చేసిన కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ జనసేన మండల అధ్యక్షుడు దాసరి ఏసుబాబు, కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, జనసేన కార్యకర్తలు తాండ్ర రాధాకృష్ణ, సాయిన రాంబాబు, గుర్రాల వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల బలోపేతానికి పనిచేయాలి

## పెనుమాక అంగన్ వాడీ కేంద్రాల్ని సందర్శించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ



తాడేపల్లి,నవంబరు 21 అంగన్ వాడీ కేంద్రాలు, పూర్వ ప్రాథమిక పాఠశాలల పనితీరును మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. తాడేపల్లి మండలంలోని పెనుమాకలోని 3, 7 అంగన్ వాడి కేంద్రాలను శుక్రవారం ఆమె సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 6 సంవత్సరాలలోపు ఉన్న తక్కువ బరువున్న పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టాల్సిందిగా డాక్టర్ రాయపాటి శైలజ సిడిపిఓను ఆదేశించారు. ఆయా కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది, పిల్లలు, పిల్లల తల్లులతో మాట్లాడారు. ఆయా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది పనితీరుపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను ఎప్పటికప్పుడు బరువు, ఎత్తును పరిశీలించాలని, తక్కువ బరువు ఉన్న చిన్నారులను గుర్తించి ఎన్.ఆర్.సి. (న్యూట్రిషన్ రిసోర్సు సెంటర్స్) కేంద్రాలలో 15 రోజులు పాటు వుంచి మంచి పౌష్టిహాకారం అందించి వారి బరువు పెరిగే విధంగా చూడాలని దానికి వారి తల్లులు ఆయా కేంద్రాలకు వెళ్లే విధంగా అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా స్కూలుకు వెళ్లే చిన్నారులకు హెచ్.బి. టెస్టు చేయించి రక్త హీనత వున్న చిన్నారులకు ఐరన్ సప్లిమెంట్లను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎ.ఎన్.ఎం .లతో ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలన్నారు. స్కూలుకు వెళ్లని పిల్లలను (డ్రాఫౌట్స్) గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలకు వెళ్లే విధంగా చూడా లన్నారు. ఇంటింటి సందర్శనకు వెళ్లినప్పుడు తల్లిబిడ్డల ఆరోగ్యాలపై ఆరా తీసి వారు పౌష్టికాహారం, మందులు తీసుకొనే విధంగా అవగా హన కలిగించా లన్నారు. తల్లిబిడ్డల ఒదరిని ఒక దగ్గర ఉమ్మడిగా కూర్చొని బాలామృతం, పాలు, గుడ్డు తదితర పౌష్టికాహారాన్ని వారి పిల్లలకు పెట్టే విధంగా చూడాలన్నారు. పిల్లలతో ముచ్చటించే క్రమంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అక్కడున్నవారందరితో మమేకమయ్యారు. చిన్నారులకు పౌష్టికాహారం, చిన్న చిన్న కథలపై పలు ప్రశ్నలు వేసి వారి సమాధానాలతో ముచ్చటపడ్డారు. పిల్లలకు సంబంధించిన రిజిస్టర్ నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఎంతమంది ఉన్నారు, వారు రోజు వస్తున్నారా అని వారి అటెండెన్స్ వివరాలను ఆమె తనిఖీ చేశారు. టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని, కేంద్రాల్లో ప్రీ గార్డెన్ అభివృద్ధి చేయాలని ఆమె అక్కడున్న సిబ్బందికి సూచనలిచ్చారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వెంట కమిషన్ అడ్వైజర్ రావూరి సూయజ్, సెక్షన్ ఆఫీసర్ శైలజ, మంగళగిరి సీడీపీఓ సరిత, ఏసీడీపీఓ సౌమ్య, అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు



# రోడ్డు పనులు సవ్యంగా చేస్తారా? లేక పనులు ఆపేస్తారా

## రోడ్డు అధికారులు, కాంట్రాక్టరు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



కలిగిరి,నవంబర్ 21 ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ దుత్తలూరు%-%కావలి జాతీయ రహదారి పనుల పర్యవేక్షణ సందర్భంగా, అధికారుల నిర్లక్ష్యంపై మరియు కాంట్రాక్టర్ల అవ్యవస్థపైన తీవ్రంగా మండిపడ్డారు.గురువారం కలిగిరి మండలంలో జరిగిన “గ్రామ కమిటీల కార్యక్రమం” అనంతరం, ఎమ్మెల్యే గారు స్వయంగా నేషనల్ హైవే రోడ్డుపనులను పరిశీలించారు. వివిధ ప్రాంతాల్లో రోడ్డువెడల్పులో భారీ వ్యత్యాసాలు ఉన్నాయని గుర్తించి, వెంటనే అధికారుల సమక్షంలో కొలతలు తీసిపించుకున్నారు.ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం ఒకే విధంగా రోడ్డు నిర్మించాలి. కానీ మీరు ఒక్కోచోట ఒక్కో వెడల్పు ఎలా వేస్తున్నారనీ అధికారులను కాంట్రాక్టర్ ను ప్రశ్నించారు? 82 అడుగులు ఉండాల్సిన రోడ్డు ఎందుకు ప్రతి చోట ఒకేలా లేదనీ అధికారులను అడిగారు.మీ ఇష్టప్రకారం రోడ్డు వేస్తే, రేపు ప్రమాదాలకు ఎవరు బాధ్యత? అని“నిబంధనలు పాటించలేకపోతే%ఔ% పనులు ఆపేసి వెళ్లిపోవచ్చు!”అని ఘాటుగా స్పందించారు. ముఖ్యంగా కలిగిరి పట్టణంలో రోడ్డు వెడల్పు అక్కడ 50 అడుగులు, అక్కడ 60, అక్కడ 45 అడుగులు ఉండటం పట్ల తీవ్రమైన అభ్యంతరం తెలిపారు .రెవెన్యూ అధికారులు ప్రజలకు జారీ చేసిన నోటీసులురోడ్డువెడల్పు స్పష్టంగా ఒకవైపు 50 అడుగులు అయితే రహదారి అధికారులు మాత్రం తమ ఇష్టప్రకారం నిర్మాణం కొనసాగిస్తున్నారన్న ఆరోపణలపై ప్రశ్నలు వేశారు.ప్రజలు కూడా ఎమ్మెల్యే కి అండగా మాట్లాడుతూ..ఈ పరిశీలన సమయంలో గ్రామ ప్రజలు కూడా అధికారులు%-%కాంట్రాక్టర్లపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ,సరైన కొలతలతో రోడ్డు వేయాలి, మీ ఇష్టం ప్రకారం పనులు చేస్తే ఒప్పుకోము” అని భగ్గుమన్నారు.దీనిపై అధికారులు, ప్రాజెక్ట్ డిఇ నాగిరెడ్డి స్పందిస్తూ పరిస్థితుల ప్రకారం కొన్ని చోట్ల వెడల్పులో సర్దుబాటు చేశామన్నారు. అయితే ప్రజలు, నాయకులు ఈ సమాధానాన్ని అసంతృప్తితో ఖండిం చారు.పద్ధతులు పాటించి, నిబంధనల ప్రకారం రోడ్డు వేయండి. లేనిపక్షంలో పనులు ఆపి వెళ్లిపోవడం మేలవు తుంది అని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు స్పష్టం చేశారు.



# ఎండిఎం వెనుక ఎండీ ఎవరో తేలుస్తాం

## సంబంధిత అధికారులకు పంపించి వెంటనే పరిష్కరిస్తామన్న ఎమ్మెల్యే



గుంటూరు, నవంబరు 21గుంటూరు తూర్పు నియోజకవర్గ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మారింది. శుక్రవారం ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు ప్రజల నుంచి ఎమ్మెల్యే నసీర్ స్వయంగా అర్జీలు స్వీకరించారు. తమ ప్రాంతంలో గంజాయి, ఎండీఎం వంటి మాదక ద్రవ్యాల ప్రభావంతో యువత తప్పుదోవ పడుతున్నారని, దీని కోసం ఇప్పటికే తీసుకున్న చర్యలను మరింత వేగవంతం చేయాలని మహిళలు ఎమ్మెల్యే నసీర్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ వెంటనే స్పందిస్తూ ఎండిఎం వెనుక ఎండీ ఎవరు ఉన్నారో లెక్క తేలుస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు ఈగల్ టీమ్ ద్వారా జల్లెడ పడుతున్నామని వెల్లడించారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలపై ఎక్కడైనా సమాచారం ఉంటే ప్రజలు నిర్భయంగా తమ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.తొలుత ప్రజాదర్బార్ లో సదరం సర్టిఫికెట్లు, పింఛన్లు, ఇళ్ల స్థలాల మంజూరు వంటి వాటిపై అధికంగా వినతులు అందాయి. గత జగన్ ప్రభుత్వంలో ఇంటి పట్టా కాగితం చేతికి ఇచ్చారేగానీ ఇంటి స్థలం ఎక్కడ ఉందో చూపించలేదని అధిక సంఖ్యలో మహిళలు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలకు లెక్క కూడా లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్మించిన టిడ్కో ఇల్లు సైతం శిథిలావస్థకు చేర్చారని మండి పడ్డారు. దీంతో పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.దీనిపై ఎమ్మెల్యే నసీర్ స్పందిస్తూ తల్లికి వందనం లబ్ధిదారుల అర్హులను గుర్తించి వారికి వెంటనే అందేలా చూస్తామని చెప్పారు. కుటుంబంలో భార్యాభర్తల్లో పింఛన్ తీసుకునేవారు మరణిస్తే వారి భాగస్వామికి వెంటనే పింఛన్ మంజూరు చేయిస్తామన్నారు. బాలాజీ నగర్ యానాది కాలనీలో పేదల ఇళ్లను క్రమబద్ధీకరిస్తామని చెప్పారు.. దివ్యాంగులకు త్రీ వీలర్స్ వాహనాలు మంజూరు చేయడంతోపాటు ప్రభుత్వ పథకాలను విరివిగా అందేలా తమ కార్యాలయం ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఆయా శాఖలకు ఎమ్మెల్యే నసీర్ పంపించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.




# ఏడు కొండలకు గుర్తుగా ఏడు బ్రాండ్లు..




అమరావతి : తిరుమల శ్రీవారికి అలంకరించిన పూలమాలలతో టీటీడీ అగరబత్తీలను తయారు చేస్తోంది. 'తందనాన', 'దివ్యపాద' వంటి ఏడు రకాల పేర్లతో లభిస్తున్న ఈ అగరబత్తీలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. వ్యర్థాలను తగ్గించి, పవిత్రతను పెంచే ఈ ఉత్పత్తి ద్వారా నెలకు రూ. 4-5 కోట్ల ఆదాయం వస్తోంది. ఈ మేరకు తెలుగు రాష్ట్రాలతో పాటుగా చెన్నై, బెంగళూరులోని ఆలయాల్లో కూడా ఈ అగరబత్తీలు లభిస్తున్నాయి. తిరుమల శ్రీవారిని నిత్యం వేలాదిమంది భక్తులు దర్శించుకుంటారు. అయితే భక్తుల కోసం కలియుగ దైవం వేంకటేశ్వరస్వామికి అలంకరించిన పూలమాలలతో అగరబత్తీలు తయారు చేస్తున్నారు. ఈ అగరబత్తీలను మరింత పవిత్రమైనవిగా భక్తులు భావిస్తున్నారు. ఈ అగరబత్తీల తయారీలో ప్రత్యేకత ఉండటంతో, భక్తులు వీటిని ఎంతో ఇష్టపడి కొనుగోలు చేస్తున్నారు. తిరుపతిలోని టీటీడీ (దర్శన్) కేంద్రంలో ఎస్వీ గోసంరక్షణ శాలలో తయారు చేస్తున్నారు. మొత్తం ఏడు రకాల అగరబత్తీలకు భక్తుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. దేవుడికి అలంకరించిన పూలమాలలతో ఈ అగరబత్తీలను తయారుచేయడం వల్ల వాటి పవిత్రత గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. టీటీడీ అగరబత్తీల తయారీ కేంద్రం, ఏడు కొండలను ప్రతిబింబించేలా ప్రత్యేక పేర్లతో అగరబత్తీలను తయారు చేస్తున్నారు. దీంతో భక్తుల నుంచి విశేష ఆదరణ పొందుతోంది. 2021 సెప్టెంబర్ 13న ఎల్ఎస్‌నగర్‌లోని ఎస్వీగోసంరక్షణ శాల ప్రాంగణంలో.. దర్శన్ ఇంటర్నేషనల్, బెంగళూరు సహకారంతో ఈ కేంద్రం ప్రారంభమైంది. ఏడు రకాల అగరబత్తీలను 'తందనాన, దివ్యపాద, అభయహస్త, దృష్టి, సృష్టి, ఆకృష్టి, తుష్టి' అనే పేర్లతో పిలుస్తున్నారు. ఒక్కో రకానికి ఒక్కో పువ్వును ఉపయోగించి ఈ అగరబత్తీలను తయారు చేస్తారు.ఈ అగరబత్తీలకు భక్తుల నుంచి విపరీతమైన ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలో తిరుమల ఆలయంతో పాటు, అనుబంధ ఆలయాల్లోనూ, తెలంగాణ, చెన్నై, బెంగళూరులోని టీటీడీ ఆలయాల్లోనూ వీటిని విక్రయిస్తున్నారు.ఈ అగరబత్తీలను భక్తుల డిమాండ్‌కు తగ్గట్టుగా ఉత్పత్తి చేయలేకపోయారు. ఈ పరిస్థితిని గమనించిన టీటీడీ అధికారులు, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు 2023లో మరో అదనపు యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో మొత్తం 150 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా.. వీరిలో 128 మంది మహిళలు ఉన్నారు. ఈ కేంద్రంలో రోజుకు సుమారు 27 వేల వంద గ్రాముల ప్యాకెట్ల అగరబత్తీలను తయారు చేస్తున్నారు. ఈ భారీ ఉత్పత్తితో, నెలకు రూ. 4 కోట్ల నుంచి రూ. 5 కోట్ల వరకు ఆదాయం సమకూరుతోంది.ప్రతిరోజూ గుడిలో స్వామి, అమ్మవార్లకు అలంకరించిన పూలమాలలను అగరబత్తీల తయారీకి ఉపయోగిస్తున్నారు. ఈ పూలను వేరు చేసి, ఆరబెట్టి, పొడి చేసి, వివిధ మిశ్రమాలను కలిపి యంత్రాల సహాయంతో అగరబత్తీలుగా మారుస్తున్నారు. గుడిలో పూజల తర్వాత తీసివేసిన పూలమాలలను వృధా చేయకుండా, వాటిని అగరబత్తీ కేంద్రానికి తరలిస్తారు. అక్కడ, ఆ పూలను జాగ్రత్తగా వేరు చేసి, శుభ్రం చేస్తారు. తర్వాత, ఒక ప్రత్యేకమైన యంత్రంలో పెట్టి, నిర్ణీత ఉష్ణోగ్రత వద్ద వాటిని ఆరబెడతారు. ఇలా ఆరిన పూలను మెత్తని పొడిగా మారుస్తారు. ఈ పూల పొడికి, ఇతర సుగంధ ద్రవ్యాలను, బైండర్లను కలుపుతారు. ఈ మిశ్రమాన్ని మరో యంత్రంలో పోస్తారు. ఆ యంత్రం నుంచి వచ్చే పొడిని ఉపయోగించి, అందమైన అగరబత్తీలను తయారు చేస్తారు. ఈ ప్రక్రియ ద్వారా వ్యర్థాలను తగ్గించడమే కాకుండా, పవిత్రమైన పూలతో సువాసనభరితమైన అగరబత్తీలను తయారు చేస్తున్నారు.

# ఏపీలో వారందరికి బైక్‌లు ఉచితంగా ఇస్తున్నారు..




అమరావతి :దివ్యాంగులకు ఏపీ సర్కార్ శుభవార్త చెప్పింది. వారికి ఉచితంగా త్రిచక్ర వాహనాలు అందిస్తోంది. డిగ్రీ చదివేవారు, స్వయం ఉపాధి పొందుతున్నవారు, వ్యవసాయ రంగంలో ఉన్నవారు అర్హులు. 70% వైకల్యం, 3 లక్షల లోపు ఆదాయం, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోండి. మహిళలకు 50% రిజర్వేషన్ ఉంది. గతంలో వాహనాలు తీసుకున్నవారు అనర్హులు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులకు అండగా నిలుస్తోంది.. వారికి ఉచితంగా త్రిచక్ర వాహనాలివ్వాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తుల్ని ఆహ్వానిస్తోంది. డిగ్రీ లేదా అంతకంటే పైస్థాయి కోర్సులు చదువుతున్న విద్యార్థులకు వాహనాలు ఇస్తారు. అలాగే స్వయం ఉపాధి, వ్యవసాయం, అనుబంధ రంగాలు, పదో తరగతి పాసై స్వయం ఉపాధితో జీవించే దివ్యాంగులకు అందజేస్తారు. ఈ త్రిచక్ర వాహనాలను 100 శాతం సబ్సిడీతో అందించనున్నారు. 70 శాతం వైకల్యంతో ఉన్న దివ్యాంగులకు ఈ త్రిచక్ర వాహనాలు ఉపయోగంగా ఉంటాయి. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారు ఈనెల 25లోగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏపీ ప్రభుత్వం https://apdascac.ap.gov.in- ఏపీడీఏఎస్‌సీఏసీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గానికి 10 చొప్పున ఈ వాహనాలను అందజేస్తారు. అయితే వీటిలో 50 శాతం వాహనాలను మహిళలకు ఇవ్వాలని నిర్ణయించారు. ఒక్కో త్రిచక్ర వాహనం విలువ రూ. 1.30 లక్షలు కాగా.. ఉచితంగా అందజేస్తారు. ఈ ఏడాది నవంబరు 25వ తేదీ నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయసు ఉన్నవాళ్లు ఈ పథకానికి అర్హులు. 70 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవాళ్లు త్రిచక్ర వాహనం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. వార్షిక కుటుంబ ఆదాయం రూ.3 లక్షలలోపు ఉండాలి. అంతేకాదు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.. ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థల ద్వారా మోటారైజ్డ్ వాహనం తీసుకుని ఉండకూడదు.దరఖాస్తుదారుల పేరిట గతంలో ఎలాంటి వాహనం ఉండకూడదు. అలాగే రెగ్యులర్ విద్యార్థి డిగ్రీ లేదా ఆపై కోర్సులు చదువుతూ ఉన్నవాళ్లు కూడా అర్హులే. కనీసం ఏడాది స్వయం ఉపాధి, వ్యవసాయం, అనుబంధ రంగాలలో అనుభవం ఉన్న ఉద్యోగి అయి ఉండాలి. జీవిత కాలంలో ఒకసారి మాత్రమే ఈ త్రిచక్ర వాహనం మంజూరు చేస్తారు. ఒకవేళ ఎవరైనా గతంలో త్రిచక్ర వాహనం కోసం దరఖాస్తు చేసుకున్నా.. వాహనం మంజూరు కాకపోతే మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఎవరికైనా ఇప్పటికే సొంత వాహనం ఉంటే.. అలాంటి వాళ్లు అనర్హులు.అర్హులైన వారు ఆధార్ కార్డు, దివ్యాంగుల ధ్రువపత్రం (సదరం), పదోతరగతి మార్కుల జాబితా జెరాక్స్ కాపీ, కుల (ఎస్సీ, ఎస్టీ, బీసీ), తాజాగా తీసుకున్న ఆదాయ ధ్రువపత్రాలు, పాస్‌పోర్టు సైజు ఫొటో, గతంలో వాహనం పొందలేదని సెల్ఫ్ డిక్లరేషన్ (స్వీయ ధ్రువీకరణ) వంటి డాక్యుమెంట్స్ సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం దరఖాస్తుల్ని పరిశీలించి అర్హులకు త్రిచక్ర వాహనాలను ఉచితంగా అందజేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైనవారు ఈ నెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఇదేం విచిత్రం.. నవంబర్‌లోనే మామిడి పండ్లు అమ్మేస్తున్నారు..

## 5 నెలల ముందే ఎలా సాధ్యం, కారణం తెలిస్తే!



అమరావతి : ఇదేం విచిత్రం.. నవంబర్‌లోనే మామిడి కాయలా.. మార్చిలో రావాల్సినవి ఇప్పుడు దొరుకుతున్నాయంటే నమ్మశక్యంగా లేదు కదూ.. నూజివీడు రసాల కోసం విజయవాడ నుంచి కూడా వ్యాపారులు వస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వాతావరణంలో మార్పుల వల్లే ఇలా జరుగుతోందని అంటున్నారు. గత ఏడాదిలాగే ఈసారి కూడా తాటి ముంజలు, మామిడి కాయలు సీజన్‌కు ముందే అందుబాటులోకి రావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. గతేడాది కూడా మామిడి, తాటి ముంజలు ముందుగానే వచ్చాయి.ఆంధ్రప్రదేశ్‌లో విచిత్రంగా మామిడి కాయలు నవంబర్ నెలలోనే అందుబాటులోకి వచ్చాయి. వాస్తవానికి మార్చి నెలలో మామిడి పంట దిగుబడి వస్తుంది. కానీ నూజివీడు మామిడి పండ్లు ఈ ఏడాది మార్చికి బదులుగా నవంబర్‌లోనే అందుబాటులోకి వచ్చాయి. ఆగిరిపల్లి, వడ్లమాను ప్రాంతాల్లోని కొందరు రైతుల దగ్గర ఈ మామిడి కాయలు దొరకడంతో జనాలు కొనుగోలు చేస్తున్నారు. కొంతమంది వివాహాలు, విందుల్లో ప్రత్యేక వంటకాల కోసం ఈ మామిడిని ఉపయోగిస్తారు. ప్రస్తుతం కొద్దిమంది రైతుల దగ్గర మాత్రమే ఈ కాయలు ఉండటంతో, ఉమ్మడి జిల్లాలోని చాలామంది కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. విజయవాడ నుంచి కూడా వ్యాపారులు నూజివీడు రసాల కోసం వస్తున్నారు. ఆగిరిపల్లికి చెందిన గుండుబోగుల వెంకట రమేశ్ తన స్నేహితుడి కుమారుడి పెళ్లి కోసం మామిడి కాయలు కొనుగోలు చేశారు. 82 కిలోల మామిడిని కిలో రూ.150 చొప్పున కొనుగోలు చేశారు. సాధారణ రోజుల్లో ఇదే మామిడి కిలో రూ.10-15కే వస్తుంది. ఈ ఏడాది మామిడి సీజన్ ముందుగానే ప్రారంభం కావడం ఆశ్చర్యంగా ఉంది. వాతావ రణంలో మార్పుల వల్ల ఇలా జరిగి ఉండవచ్చు అంటున్నారు. గతేడాది కూడా డిసెంబర్ నెలలోనే మామిడి పండ్లు, తాటి ముంజలు అందుబాటు లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా మామిడి పండ్లు, తాటి ముంజలు అందుబాటులోకి వచ్చాయి. ఇటీవల విశాఖపట్నంలో తాటి ముంజలు జనాలకు అందుబాటులోకి వచ్చాయి. కేవలం ఎండాకాలంలో అది కూడా మార్చి తర్వాత దొరికే తాటికాయలు నాలుగైదు నెలల ముందే జనాలకు అందుబాటులోకి వచ్చాయి. నగర శివారు ప్రాంతాలైన భీమిలి, ఆనందపురం, పద్మనాభం ప్రాంతాల నుంచి ఈ తాటికాయల్ని తీసుకొచ్చి.. విశాఖపట్నం-భీమిలి బీచ్‌రోడ్డులోని సీతకొండ దగ్గర తాజాగా విక్రయించారు. జనాలు డజను తాటి ముంజలు రూ.100 చొప్పున కొనుగోలు చేశారు. గతేడాది విజయవాడలో డిసెంబర్ నెలలోనే మామిడి పండ్లు, తాటి ముంజలు విక్రయించారు. ఈ ఏడాది కూడా విజయవాడ, విశాఖపట్నంలో సేమ్ టు సేమ్ అదే పరిస్థితి మళ్లీ రిపీట్ అయ్యింది.

# కొత్తగా ఉద్యోగాల్లో చేరిన ప్రభుత్వ టీచర్లకు గుడ్‌న్యూస్.. దర్జాగా సెలవులు తీసుకోవచ్చు, ఉత్తర్వులు జారీ



అమరావతి :మెగా డీఎస్సీ ద్వారా కొత్తగా ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయులకు శుభవార్త. అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు వారికి 4 సీఎల్స్, 1 ఐచ్ఛిక సెలవు, 2 ప్రత్యేక సీఎల్స్, లేడీ టీచర్లకు అదనంగా మరో ప్రత్యేక సెలవు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో వారి సెలవుల సమస్య పరిష్కారమైంది. మొత్తం 15,941 మంది కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరారు.ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది మెగా డీఎస్సీ ద్వారా కొత్తగా ఉద్యోగాల్లో చేరిన ప్రభుత్వ టీచర్లకు పండగే. కొత్తగా ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయులకు సెలవులు మంజూరు చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. కొత్త టీచర్లకు సెలవులు మంజూరు చేస్తూ ఆ శాఖ డైరెక్టర్ విజయరామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు 'అక్టోబరు నుంచి డిసెంబరు వరకు సీఎల్స్ 4, ఐచ్ఛిక సెలవు (ఆప్షనల్ హాలిడే) ఒకటి, ప్రత్యేక సీఎల్స్ 2, ఉపాధ్యాయినులకు (లేడీ టీచర్లకు) అదనపు ప్రత్యేక సెలవు ఒకటి' చొప్పున మంజూరు చేశారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరిన టీచర్లు తమకు సెలవులు కావాలని కోరారు.. దీంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారికి సెలవులు మంజూరు చేసింది. మొత్తానికి వీరి సెలవుల సమస్య పరిష్కారం అయ్యింది.. వారికి సెలవులు మంజూరు కావడంతో ఆనందంలో ఉన్నారు.

ఈ ఏడాది నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరిన సంగతి తెలిసిందే.కొత్తగా మెగా డీఎస్సీ ద్వారా టీచర్లుగా చేరిన వారికి సెలవులు తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. వారు ఉపయోగించే లీవ్ యాప్‌లో తమకు రావాల్సిన సెలవులు కనిపించడం లేదని, దీనివల్ల వారు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఏపీటీఎఫ్ నాయకులు తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, వారికి అర్హత ప్రకారం సెలవులను మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఉపాధ్యాయులు తమ విద్యార్హతలను పెంచుకోవడా నికి దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే, కొన్ని చిన్న చిన్న కారణాలు చూపి వారి దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని ఏపీటీఎఫ్ ఆరోపించింది. ఇలాంటి దరఖాస్తులను మరోసారి పరిశీలించి, వారికి ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.అనుమతి లేకుండా బీఈడీ, బీపీఈడీ ప్రవేశ పరీక్షలు రాసిన 30 మంది ఇన్ సర్వీసు టీచర్ల ఉన్నత చదువుల దరఖాస్తులను పాఠశాల విద్యా శాఖ డైరెక్టరేట్ తిరస్కరించింది. విజయనగరం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన ఈ ఉపాధ్యాయుల దరఖాస్తులను, డీఈవోల అనుమతి లేదనే కారణంతో రిమార్కులతో వెనక్కి పంపింది. జీవో-342 ప్రకారం ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఎస్సీ, ఎస్టీ టీచర్లకు మాత్రమే ఇన్ సర్వీసులో చదువుకునే అవకాశం ఉంది. ఈ నిబంధనను అనుసరించి కొంతమంది ఉపాధ్యాయులు ప్రవేశ పరీక్షలకు హాజరయ్యారు. దీంతో డీఈవోల అనుమతి లేకుండా పరీక్షలు రాశారని పేర్కొంటూ వారి దరఖాస్తులను తిరస్కరించారు. వీటిని పరిశీలించి న్యాయం చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరాయి.

# ఏపీలో ఆ జిల్లాకు క్యూ కడుతున్న పరిశ్రమలు.. రూ. 4 వేల కోట్ల పెట్టుబడులు.. ఈ కారణంతోనే!



అమరావతి :పారిశ్రామిక అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే నినాదంతో పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో రేమండ్ గ్రూప్, స్కై ఫ్యాక్టరీ, గిన్‌ఫ్రా ప్రెసిషన్, సుగ్నా స్పాంజ్ పవర్ వంటి కంపెనీలు.. భారీ పెట్టుబడులుతో యూనిట్లను నెలకొల్పడానికి ముందుకు వచ్చాయి. కాగా, ఏడాదిన్నర కాలంలోనే అనంతపురం జిల్లాలో రూ. 4,194 కోట్ల పెట్టుబ డులు వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 3 వేల మందికి పైగా ఉద్యోగావకా శాలు లభించనున్నాయి .వ్యవసాయంతో పాటు పారిశ్రామిక అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో అడుగులు వేస్తోంది. అందులో భాగంగా పెట్టుబడులు ఆకర్షించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది ఏపీ ప్రభుత్వం.. అయితే పరిశ్రమలను ఒకేచోట కేంద్రీకృతం చేయకుండా.. జిల్లాల్లో కూడా ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తోంది. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు ప్రాధాన్యం ఇస్తోంది. అందులో భాగంగా అనంతపురం జిల్లాకు పరిశ్రమల రాకతోనే ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని విశ్వసిస్తున్న ప్రభుత్వం.. ఎంఎస్ఎంఈలను ఏర్పాటు చేసేందుకు ఔత్సాహికులను ప్రోత్సహిస్తోంది.అన్ని రకాల పరిశ్రమలు అనంతపురం జిల్లాకు క్యూ కట్టేలా.. రాయితీలు, ప్రోత్సాహకాలు, భూమి, నీరు కేటాయింపులు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జిల్లాలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తోంది. అయితే ఏడాదిన్నర కాలంలోమే దాదాపు రూ. 4,194 కోట్ల పెట్టబుడులు అనంతపురం జిల్లాకు వచ్చినట్లు ప్రభుత్వం చెబుతోంది. దీని ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా సుమారు 3 వేల మందికి పైగా ఉద్యోగాలు రానున్నట్లు చెప్పింది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో అనంతపురం జిల్లాకు పలు రకాల పెట్టుబడులు రాగా.. ఇప్పటికే సీఎం చంద్రబాబు కొన్నింటికి శంకుస్థాపన కూడా చేశారు.ప్రభుత్వం చెప్పిన వివరాల ప్రకారం.. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలో.. రేమండ్ గ్రూప్ మూడు యూనిట్లను నెలకొల్పనుంది. ఈ మేరకు ఆ సంస్థ రూ. 1200 కోట్ల పెట్టబడులు పెట్టనుంది. ఇందులో రాప్తాడు దగ్గర అప్పారెల్ పార్కు కోసం రూ. 497 కోట్లు, శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి వద్ద ఆటో కాంపొనెంట్ మాన్యుఫ్యాక్చ రింగ్ ప్లాంటు నెలకొల్పడానికి రూ. 441 కోట్లు, టేకులోడు వద్ద ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్ కోసం రూ. 262 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ మూడు యూని ట్లతో.. 6,500 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నట్లు తెలిపింది.స్కై ఫ్యాక్టరీ అనే సంస్థ కళ్యాణదుర్గంలోని తిమ్మసముద్రం వద్ద ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందు రూ. 1,300 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వెయ్యి ట్యాక్సీల తయారీ లక్ష్యంగా ఈ యూనిట్ 2027 నాటికి ఉత్పత్తి ప్రారంభించనుంది. ఈ పరిశ్రమ ద్వారా 180 మందికి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. దీనికి సమీపంలోనే గిన్‌ఫ్రా ప్రెసిషన్ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీ.. బై మాడ్యూలర్ ఛార్జ్ సిస్టమ్స్ తయారు చేసేందుకు యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు రూ. 1,150 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ సంస్థ 121 ఎకరాల్లో తయారీ యూనిట్ నెలకొల్పేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.తాడిపత్రి మండలం బోగసముద్రం వద్ద కార్యకలాపాలు నిర్వహిస్తున్న సుగ్నా స్పాంజ్ పవర్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ.. మరో యూనిట్ నెలకొల్పేందుకు రూ. 1,247 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందింది. ఈ కొత్త తయారీ యూనిట్‌లో 1,100 మందికి ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్ అక్కడే ఫిక్స్..

## రైతులకు బంపరాఫర్, ఆ ప్రాంతంలో భూముల ధరలకు రెక్కలు




విశాఖపట్నం: విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు భూసేకరణ వేగవంతమైంది. తర్లువాడలో రైతుల ప్రయోజనాలను కాపాడుతూ, రిజిస్ట్రేషన్ విలువను పెంచి, పరిహారం అందించే ప్రక్రియ ప్రారంభమైంది. భూములు ఇచ్చిన రైతులకు ఆర్థిక సహాయంతో పాటు, ఇళ్ల స్థలాలు, వ్యాపార సముదాయాలు నిర్మించి ఇవ్వనున్నట్లు ప్రభుత్వం హామీ ఇచ్చింది. అలాగే రైతులు తమ సమస్యల్ని చెప్పుకున్నారు. అంతేకాదు ఈ భూములకు సంబంధించి కొందరు దళారుల మోసాలపై పోలీసులు విచారణ చేపట్టారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం అడుగులు ముందుకుపడుతున్నాయి. ఈ మేరకు భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలోని తర్లువాడలో భూసేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ఏపీ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువను రూ.20 లక్షలకు పెంచి ఎక్కువ పరిహారం అందేలా.. రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేసింది. దీనివల్ల రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను ప్రభుత్వానికి అప్పగిస్తున్నారు. ఇప్పటికే 60 శాతం మందికి పైగా రైతులు తమ అంగీకారాన్ని తెలియజేస్తూ పత్రాలు సమర్పించారు. ఈ భూసేకరణకు సంబంధించి, రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాల గురించి వివరించడానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ విశాఖపట్నంలోని సర్క్యూట్‌హౌస్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలుసుకున్నారు.భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం త్వరలోనే ఆర్థిక సహాయం అందించనుంది. భూములు ఇచ్చిన రైతుల ఖాతాల్లో శనివారం నుంచి పరిహారం మొత్తాన్ని జమ చేసే ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ భూసేకరణ ప్రక్రియలో భాగంగా, గూగుల్ సంస్థ కోసం ప్రభుత్వం భారీ ఎత్తున భూమిని కేటాయించింది. మొత్తం 308.657 ఎకరాల భూమిని ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో సేకరిస్తున్నారు. ఈ భూముల్లో వివిధ రకాల భూములున్నాయి. డీ పట్టా భూములు, శివాయ్ జమేదార్ భూములు, అలాగే రికార్డుల్లోకి ఎక్కని శివాయ్ జమేదార్ భూములు కూడా ఇందులో ఉన్నాయి. ప్రారంభంలో, ఈ భూములకు రిజిస్ట్రేషన్ విలువను ప్రభుత్వం నిర్ణయించింది. డీ పట్టా భూములకు ఎకరానికి రూ.17 లక్షలు, రికార్డుల్లోకి ఎక్కని శివాయ్ జమేదార్ భూములకు ఎకరానికి రూ.8.5 లక్షలు విలువగా నిర్ణయించారు. అయితే, రైతులు తమ భూములకు సరైన విలువ లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వారి డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వం ఈ రిజిస్ట్రేషన్ విలువలను పెంచుతూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు డీ పట్టా భూములకు ఎకరానికి రూ.20 లక్షలు, రికార్డుల్లోకి ఎక్కని శివాయ్ జమేదార్ భూములకు ఎకరానికి రూ.10 లక్షలు రిజిస్ట్రేషన్ విలువగా నిర్ణయించారు. రైతులు తమ భూమికి సంబంధించి మరో ముఖ్యమైన డిమాండ్‌ను కూడా ప్రభుత్వం ముందుంచారు. తమ భూమికి ఎకరానికి 20 సెంట్ల చొప్పున తర్లువాడ సమీపంలోనే భూమిని కేటాయించాలని.. మిగిలిన భూమికి తగిన పరిహారం చెల్లించాలని కోరారు. ఈ డిమాండ్‌కు కూడా ప్రభుత్వం అంగీకారం తెలిపింది. దీని ప్రకారం ఎకరం భూమిని ప్రభుత్వానికి అప్పగించే రైతుకు, 80 సెంట్లకు పరిహారం చెల్లించి, మిగిలిన 20 సెంట్లను భూమిగా కేటాయిస్తారు. ఈ విధంగా, రైతుల ప్రయోజనాలను కాపాడుతూనే, గూగుల్ సంస్థకు అవసరమైన భూమిని ప్రభుత్వం సమకూరుస్తోంది.తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం శనివారం నుంచి వారి ఖాతాల్లో జమ కానుంది. డీపట్టా రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన రిజిస్ట్రేషన్ ధర కంటే రెండున్నర రెట్లు ఎక్కువ పరిహారం అందుతుంది. ఆక్రమణదారులకు (రికార్డుల్లో లేని శివాయ్‌జమేదార్ భూములు) కూడా నిర్ణయించిన ధర ప్రకారం పరిహారం చెల్లిస్తారు. దీంతోపాటు, భూములిచ్చిన రైతులకు 3 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలం, పంట నష్టపోయిన కుటుంబాలకు వ్యాపారాలు చేసుకునేందుకు వాణిజ్య సముదాయం నిర్మించి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాన్ని 5 సెంట్లకు పెంచాలని, గతంలో భూములు ఇచ్చిన రైతులకు నైపుణ్య శిక్షణ కేంద్రం, స్కూల్ విషయంలో న్యాయం చేయాలని రైతులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కోరారు. ఈ విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆయన రైతులకు తెలిపారు.గూగుల్ డేటా సెంటర్ కోసం భూములు ఇవ్వొద్దని, కొందరు దళారులు రైతుల్ని మోసం చేస్తున్నారని, వారికి ఎక్కువ ధర ఇస్తామని చెప్పి భూములు కొట్టేయాలని చూస్తున్నారని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గూగుల్ డేటా సెంటర్ కోసం భూములు ఇవ్వొద్దని, తామే ఎక్కువ ధర ఇస్తామని రైతుల్ని తప్పుదోవ పట్టిస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. రెండెకరాలకు 55 సెంట్లు అభివృద్ధి చేసిన భూమి, రూ.1.15 కోట్ల నగదు ఇస్తామని కొందరు దళారులు తమను మభ్యపెడుతున్నారని రైతులు చెప్పారు. అంగీకరిస్తే ఒక్క రోజులోనే 50 శాతం మొత్తం ఖాతాల్లో జమ చేస్తామని కూడా చెబుతున్నారన్నారు. గతంలో కొందరు తమకు తెలియకుండా తమ పేరు మీద ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేసులు కూడా వేశారని రైతులు ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం.. మీకు రూ.7వేలు రాలేదా.. వెంటనే ఇలా చేయండి

రైతులకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల డబ్బులు అందలేదా? ఈకేవైసీ, ఆధార్-పాసుబుక్ లింక్, ఎన్‌పిసిఐ అనుసంధానం వంటి సమస్యలే కారణం. మీసేవ, సీఎస్సీలలో ఈకేవైసీ చేయించుకోండి. సచివాలయాల్లో ఆధార్-పాసుబుక్ లింక్ చేయించండి. బ్యాంక్ ఖాతా ఎన్‌పిసిఐ లింక్ చేయించుకుంటే ఆగిన డబ్బులు త్వరలో జమ అవుతాయి. డబ్బులు పడకపోవడానికి కారణాలు ఇలా ఉన్నాయి. అంతేకాదు అర్హత, అనర్హత వివరాలు ఇలా ఉన్నాయి.. తెలుసుకోండి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ పథకం కింద అకౌంట్‌లలోకి రెండో విడత డబ్బుల్ని విడుదల చేసింది. ఒక్కొక్కరికి రూ.7వేలు విడుదల చేయగా.. వీటిలో కేంద్రం రూ.2వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు కలిపి విడుదల చేసింది. అయితే కొందరు రైతులకు పీఎం కిసాన్ కింద రూ.2వేలు, అన్నదాత సుఖీభవన పథకం కింద రూ.5వేలు డబ్బులు అకౌంట్‌లలో జమకాలేదు. పీఎం కిసాన్ ఈకేవైసీ పూర్తి చేయకపోవడంతో డబ్బులు జమ కాలేదని చెబుతున్నారు. ఈ కేవైసీ పూర్తి చేయడానికి కేంద్రం ప్రభుత్వం వేలిముద్ర లేదా ఐరిష్ ద్వారా అవకాశం ఇచ్చింది. ప్రస్తుతం ఆ సౌలభ్యం మీసేవ కేంద్రాలు లేదా కామన్ సర్వీస్ సెంటర్స్ లకి మాత్రమే ఇచ్చారు. రైతులు ఈ కేవైసీ పూర్తి చేసుకుంటే.. 30 నుంచి 60 రోజులలో వారికి %చీూజ×% లింక్ ఉన్న బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ అవుతాయి.రైతు ఆధార్‌కి పట్టాదారు పాసుబుక్ లింక్ లేకపోవడం వలన డబ్బులు పడలేదంటున్నారు. రైతులు గ్రామ సచివాలయం సందర్శించి డిజిటల్ అసిస్టెంట్ వారి దగ్గర పట్టాదార్ పాసుబుక్ కి ఆధార్ లింక్ అప్లికేషన్ ఫిల్ చేసి ఇస్తే వారు మీ థంబ్ లేదా ఓటీపీతో లింక్ అభ్యర్థనను తహసీల్దార్ వారి కార్యాలయానికి పంపిస్తారు. అక్కడ పూర్తి అయిన తరువాత గ్రామంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని కలిసి పూర్తి చేసిన విషయం తెలియచేస్తే మండల వ్యవసాయ అధికారి వారి ద్వారా జిల్లా కార్యాలయానికి రైతు వివరాలు పంపిస్తారు.రైతు బ్యాంక్ అకౌంట్ ఆధార్‌తో అనుసంధానం కాక పోవడం వలన డబ్బులు పడలేదని చెబుతున్నారు. రైతు చివరగా ఓపెన్ చేసిన బ్యాంక్ వద్దకి వెళ్లి ఎన్‌పిసిఐ లింక్ చేపించడం లేదా ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ నందు కొత్త ఖాతా ఓపెన్ చేస్తే ఎన్‌పిసిఐలింక్ అవుతుంది. రైతుకి ఎన్‌పిసిఐలింక్ అయినప్పటి నుంచి 30 నుంచి 90 రోజుల వ్యవధిలో వారికి ఆగిన నగదు జమ అవుతుంది. 2019 ఫిబ్రవరి నెల తరువాత పొలం మ్యూటేషన్ జరిగిన వాటికీ కేంద్రం ఈ పథకానికి ప్రస్తుతానికి అర్హత అవకాశం ఇవ్వలేదు. భర్త లేదా భార్య ఇద్దరిలో ఎవరో ఒకరికి ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతూ మరణిస్తే వారి నామిని పొలం మార్చుకొని అప్లై చేసుకొంటే వారు అర్హులుగా గుర్తిస్తారు.

# ఏపీలో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు శుభవార్త.. రెడీగా ఉండండి, ఎన్నో ఏళ్ల కల

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ముఖ్యమైన గమనిక. ఉద్యోగులకు బదిలీ ప్రక్రియ నేటి నుంచి మొదలవుతోంది. భార్యాభర్తలు ఒకే చోట పనిచేసుకునేలా స్పౌజ్ కోటాలో ఈ బదిలీలు జరుగుతాయి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి, ఖాళీల వివరాలు త్వరలో ప్రకటిస్తారు. అవినీతి కేసులున్న వారికి మినహాయింపు. పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగుల బదిలీ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభం కానుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 30లోగా బదిలీలు పూర్తి చేయాలని సచివాలయాల శాఖ నిర్ణయించింది. ఈ ప్రక్రియలో భాగంగా, ఉద్యోగులు నేటి నుంచి 24వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఖాళీల వివరాలను ఉమ్మడి జిల్లాల వారీగా శుక్రవారం ప్రకటిస్తారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , మున్సిపల్ కమిషనర్లు 24వ తేదీన దరఖాస్తులను ప్రాసెస్ చేస్తారు. 25, 26 తేదీల్లో దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం పూర్తవుతుంది. ఆ తర్వాత, అభ్యర్థుల తుది సీనియారిటీ జాబితాలను జిల్లా స్థాయిలో ప్రకటిస్తారు. కలెక్టర్లు 26వ తేదీన ఈ జాబితాలను పరిశీలించి, రాష్ట్రస్థాయిలోని శాఖాధిపతులకు పంపుతారు. శాఖాధిపతులు పరిశీలించి, 27, 28 తేదీల్లో ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తారు. సచివాలయాల ఉద్యోగుల బదిలీ తుది జాబితాను 29వ తేదీన ప్రకటిస్తారు. ఏవైనా




అభ్యంతరాలు ఉంటే, 30వ తేదీలోగా పరిష్కరిస్తారు. ఈ బదిలీలు స్పౌజ్ కోటాలో జరుగుతాయి. అంటే, భార్యా భర్తలు ఒకే చోట పనిచేసుకునేలా ఈ బదిలీలు చేపట్టనున్నారు. ఈ ప్రక్రియను సచివాలయాల శాఖ పర్యవేక్షిస్తుంది.. ఆయా జిల్లాల కలెక్టర్లకు దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే పంపింది. బదిలీల కోసం ఉద్యోగులు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి. జిల్లా అధికారులు ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను స్పష్టంగా తెలియజేయాలి. ఇలా చేయడం వల్ల ఉద్యోగులు తమకు కావలసిన ప్రాంతాలను ఎంచుకోవడానికి వీలవుతుంది. అయితే, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), విజిలెన్స్ విభాగాల్లో కేసులు నడుస్తున్న ఉద్యోగులు ఈ బదిలీలకు అర్హులు కారు.బదిలీ ప్రక్రియలో భాగంగా, ఎంపీడీవోలు మరియు మున్సిపల్ కమిషనర్లు ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు చెల్లించలేదని ధ్రువీకరణపత్రం సమర్పించాల్సి ఉంటుంది. ఈ ధ్రువీకరణపత్రం లేకుండా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయలేరు. అధికారులు ఈ దరఖాస్తులను పరిశీలించిన తర్వాత, తాత్కాలిక సీనియారిటీ జాబితాను పోర్టల్‌లో ప్రదర్శిస్తారు. ఈ తాత్కాలిక జాబితాపై ఉద్యోగులు తమ అభ్యంతరాలను పోర్టల్‌లో తెలియజేయవచ్చు. అన్ని అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత, తుది సీనియారిటీ జాబితాను ప్రకటిస్తారు. ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఉద్యోగులు చాలా కాలంగా ఈ బదిలీల కోసం ఎదురు చూస్తున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తుంటేనే బదిలీలు వర్తిస్తాయి. ఒకరు ప్రభుత్వ ఉద్యోగి, మరొకరు ప్రైవేట్ సంస్థలో పనిచేస్తుంటే ఈ సౌకర్యం ఉండదు. వివాహ ధ్రువీకరణ, ఉద్యోగ గుర్తింపు పత్రం తప్పనిసరి. ఖాళీలు ఉన్నప్పుడే బదిలీలు చేస్తారు. ఖాళీలు ఉన్న చోట్లకు మాత్రమే బదిలీలు జరుగుతాయి. మెరిట్ ర్యాంకులకు మొదటి ప్రాధాన్యం ఇస్తారు. ఒకవేళ ఇద్దరి ర్యాంకులు సమానంగా ఉంటే, అప్పుడు సీనియారిటీని, పుట్టిన తేదీని పరిగణనలోకి తీసుకుంటారు. ఈ బదిలీలకు వివాహ ధ్రువీకరణ పత్రం, ఉద్యోగ గుర్తింపు కార్డు తప్పనిసరిగా సమర్పించాలి. ఈ పత్రాలు లేకుండా బదిలీ ప్రక్రియ ముందుకు సాగదు. ఈ నిబంధనలన్నీ ఉద్యోగుల సౌలభ్యం కోసమే రూపొందించబడ్డాయి.

# ఏపీలో ఆ గ్రౌండ్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంగా మార్చేస్తున్నారు.. త్వరలోనే క్రికెట్ మ్యాచ్‌లు!

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోంది. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ మేరకు తాజాగా విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియాన్ని రూ.53 కోట్లతో అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దనున్నారు. 2026 నాటికి పనులు పూర్తి చేసి, 2029లో భారీ క్రీడాపోటీలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఆధునికీకరణతో స్టేడియం పూర్తిగా క్రీడలకే అంకితమవుతుంది, కొత్త కోర్టులు, సౌకర్యాలు రానున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పోర్ట్స్‌కు ప్రాధాన్యం ఇస్తోంది.. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కొత్త క్రీడా ప్రాంగణాలపై ఫోకస్ పెట్టింది. అలాగే పాతవాటిని ఆధునీకరించే పనిలో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలను నిర్వహించేందుకు వీలుగా ఉన్నత ప్రమాణాలతో కొత్త క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. అదే సమయంలో, ఇప్పటికే ఉన్న పాత స్టేడియాలను కూడా ఆధునికీకరించేందుకు కార్యాచరణ చేపట్టింది. ఈ ప్రణాళికలో భాగంగా, విజయవాడ నగరంలో కీలకమైన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించింది.ఈ స్టేడియం ఆధునికీకరణ పనులు 2026 సంవత్సరం చివరి నాటికి పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత, 2029లో అంతర్జాతీయ స్థాయి క్రీడలను ఇక్కడ నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) మరియు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) సంయుక్తంగా చేపట్టనున్నాయి. ఈ స్టేడియం అభివృద్ధికి మొత్తం రూ.53 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. అయితే మొదటి విడతగా రూ.30 కోట్లతో పనులు ప్రారంభించనున్నారు. ఈ పనులకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను ఈ నెల చివరి నాటికి అధికారులు ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఈ ఆధునికీకరణ తర్వాత, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఇకపై ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు చెందిన క్రీడేతర కార్యక్రమాలకు అనుమతి ఉండదు. స్టేడియంను పూర్తిగా క్రీడా కార్యకలాపాలకే పరిమితం చేయనున్నారు.ఇందిరాగాంధీ స్టేడియంలో భారీ మార్పులు రానున్నాయి. ప్రస్తుతం ఉన్న కొన్ని నిర్మాణాలను ఆధునికీకరించి, కొత్త భవనాలు నిర్మించి, అదనపు కోర్టులు, సౌకర్యాలు కల్పించాలని ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ ఆధునికీకరణలో భాగంగా, ప్రస్తుతం ఉన్న శాప్ ప్రధాన కార్యాలయాన్ని తొలగించి, ఆ స్థలంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ హాల్, బాక్సింగ్ ప్రాక్టీస్ ఎరీనా, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కమర్షియల్ హాల్ వంటివి నిర్మించనున్నారు. క్రీడాకారులకు మరిన్ని శిక్షణా సౌకర్యాలు కల్పించడమే ఈ ప్రతిపాదనల ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుతం స్టేడియంలో సాధన కోసం 3 సింథటిక్ ఔట్‌డోర్ టెన్నిస్ కోర్టులు ఉన్నాయి. కొత్త ప్రణాళికలో భాగంగా, అదనంగా రెండేసి చొప్పున టెన్నిస్, వాలీబాల్,



బాస్కెట్‌బాల్, కబడ్డీ ఔట్‌డోర్ కోర్టులను నిర్మించనున్నారు. క్రీడాకారుల ప్రాక్టీస్ కోసం క్రికెట్ నెట్ కూడా ఏర్పాటు చేయనున్నారు. స్థలాభావం దృష్ట్యా, అవసరం లేనప్పుడు పక్కన పెట్టే గ్యాలరీలను కూడా ఏర్పాటు చేయనున్నారు.ప్రధాన స్టేడియం మధ్యలో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను నిర్మిస్తారు. ఈ ట్రాక్ మధ్యలో ఫుట్‌బాల్ ఫీల్డ్ ఉంటుంది. గ్యాలరీలకు అనుసంధానంగా ఒక వైపున కొత్త భవనం నిర్మిస్తారు. ఈ భవనం మొదటి అంతస్తులో మరో సింథటిక్ వార్మప్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ భవనం నుంచి గ్యాలరీల మీదుగా నేరుగా ప్రధాన స్టేడియం చేరుకునేలా మార్గం కల్పిస్తారు. క్రీడా క్యాంపులకు వీలుగా గ్రౌండ్ ఫ్లోర్‌లో కిచెన్, డార్మెంటరీ, వంటి వసతి సదుపాయాలు కల్పిస్తారు. ప్రధాన స్టేడియం గ్యాలరీల కింద ఉన్న గదులను కూడా ఆధునికీకరిస్తారు.

# మరో కొత్త బైపాస్ అందుబాటులోకి.. గంట సమయం ఆదా, హైదరాబాద్ దూసుకెళ్లొచ్చు

అమరావతి : విజయవాడవాసులకు, హైదరాబాద్ వెళ్లే వాహనదారులకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పశ్చిమ బైపాస్ అందుబాటులోకి వచ్చింది. గురువారం సాయంత్రం నుంచి వాహనాల రాకపోకలకు అనుమతి లభించింది. హైదరాబాద్-విశాఖపట్నం మధ్య ప్రయాణి ంచేవారికి విజయవాడ ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి లభించి, ప్రయాణ సమయం ఆదా అవుతుంది. విద్యుత్ టవర్ల సమస్య పరిష్కారంతో బైపాస్ మార్గం అందుబాటులోకి వచ్చింది. ఇక విజయవాడ వెస్ట్ బైపాస్‌తో వాహనదారుల కష్టాలు తీరిపోయినట్లే అంటున్నారు. విజయవాడవాసులతో పాటుగా నగరం నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనదారుల కష్టాలు తీరాయి.. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న బైపాస్ అందుబాటులోకి వచ్చింది. విజయవాడ పశ్చిమ బైపాస్ ప్యాకేజీ-3 మార్గంలో వాహనాలు రయ్ రయ్ అంటూ వెళుతున్నాయి. ఈ క్రమంలో గురువారం సాయంత్రం నుంచి వాహనాల రాకపోకలకు అనుమతించారు. ప్రధానంగా హైదరాబాద్ నుంచి విశాఖపట్నం మధ్యలో ప్రయాణించే వారికి విజయవాడ ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి లభించింది.. ప్రయాణికులకు సమయం ఆదా అవుతుంది. ఇకపై హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లేవారు, విశాఖ నుంచి హైదరాబాద్ వచ్చేవారు విజయవాడ నగరం గుండా వెళ్లాల్సిన అవసరం లేదు. పశ్చిమ బైపాస్ ద్వారా నేరుగా ప్రయాణించవచ్చు. దీనివల్ల ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ప్రయాణానికి అడ్డంకిగా మారిన నున్న వద్ద ఉన్న విద్యుత్ టవర్ల సమస్యను అధికారులు విజయవంతంగా పరిష్కరించారు. ఈ సమస్య పరిష్కారం కావడంతోనే బైపాస్ మార్గాన్ని వాహనాల రాకపోకలకు



అందుబాటులోకి తెచ్చారు. ఈ కొత్త మార్గం అందుబాటులోకి రావడంతో హైదరాబాద్ నుంచి విజయవాడకు వచ్చే ప్రయాణికులకు ఎంతో మేలు జరుగుతుంది. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా త్వరగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. ఇది ప్రయాణికుల సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తుంది.30 కిలోమీటర్ల పొడవున చినఆవుటపల్లి నుంచి గొల్లపూడి మధ్య బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయింది. కానీ హైటెన్షన్ విద్యుత్ టవర్ల సమస్య వెంటాడింది. జక్కంపూడి, నున్న ప్రాంతాల్లో రోడ్డు మీదుగా వెళ్లే ఈ వైర్ల కారణంగా ప్రయాణికులను అనుమతించలేదు. తాజాగా ఈ టవర్ల వివాదానికి కోర్టు పరిష్కారం రావడంతో లైన్ క్లియర్ అయ్యింది. విద్యుత్ తీగలను ఎత్తు పెంచాలని కోర్టు తీర్పు ఇచ్చింది. నున్న ప్రాంతంలో పరిస్థితి కొంచెం భిన్నంగా ఉంది. అక్కడ కొత్త టవర్ల నిర్మాణం సగానికి పైగా పూర్తయింది. అందువల్ల, జక్కంపూడిలో చేసినట్లుగా టవర్ల స్థానాన్ని మార్చడం సాధ్యం కాదని అధికారులు నిర్ణయించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఎన్‌హెచ్‌ఏఐఅధికారులు వెంటనే రంగంలోకి దిగారు. రోడ్డుపై తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి లేపారు. అంతేకాకుండా, నున్నలో ఒక తాత్కాలిక టవర్‌ను నిర్మించి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ చర్యల వల్ల బైపాస్ రోడ్డుపై ప్రయాణికులకు ఎలాంటి ఆటంకం లేకుండా చేశారు. విశాఖపట్నం-హైదరాబాద్ ప్రయాణికులు ఇకపై విజయవాడ మీదుగా వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంతకుముందు విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్లాలంటే, విజయవాడ మీదుగా వెళ్లాల్సి వచ్చేది. చినఆవుటపల్లి నుండి విజయవాడ దాటి హైదరాబాద్ ఎన్హెచ్ (నేషనల్ హైవే) చేరడానికి ట్రాఫిక్ కారణంగా గంటకు పైగా సమయం పట్టేది. కానీ ఇప్పుడు చినఆవుటపల్లి వద్ద బైపాస్ ఎక్కితే, కేవలం 30 నిమిషాల్లోనే గమ్యాన్ని చేరుకోవచ్చు. ప్రస్తుతం, పండుగల సమయంలో తాత్కాలికంగా అనుమతించిన మార్గం ద్వారానే చినఆవుటపల్లి వద్ద బైపాస్ ఎక్కడానికి వీలుంది. గొల్లపూడి వద్ద యూటర్న్ తీసుకుని హైదరాబాద్ ఎన్హెచ్ కి చేరుకోవచ్చు. జక్కంపూడి టవర్ పనులు పూర్తి కావడానికి మరో మూడు నెలలు పట్టనుంది. అయినప్పటికీ, ఆ ప్రాంతంలో రెండు వైపులా ఉన్న సర్వీస్ రోడ్ల ద్వారా ప్రయాణికులు వెళ్లే అవకాశం ఉంది. ఈ కొత్త మార్గం ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా మారింది.

# Language imposition row

Maharashtra withdraws its resolution to implement 3-language policy after huge backlash in the stateThe Maharashtra Government has withdrawn two Government resolutions (GRs) related to the implementation of the three-language policy in schools, following a fierce backlash from opposition parties and civil society over what was perceived as the imposition of Hindi. Chief Minister Devendra Fadnavis announced that a new committee headed by noted educationist Dr Narendra Jadhav would re-examine the language policy in detail and submit a report within three months. Until then, both resolutions issued on April 16 and June 17 have been scrapped.The controversy first erupted when the Government issued a GR in April making Hindi a compulsory third language for students in Classes 1 to 5 in English and Marathi medium schools. Opposition parties, including the Shiv Sena (UBT), Nationalist Congress Party (Sharad Pawar faction), and Maharashtra Navnirman Sena, termed the policy an attempt to erode regional identity and promote a cultural homogenisation under the guise of national integration. The resistance to Hindi is not unique to Maharashtra; southern states like Tamil Nadu, Karnataka, Kerala, and Andhra Pradesh have historically pushed back against any perceived attempt to promote Hindi at the expense of their native languages. This opposition is rooted in a mix of cultural pride, historical memory, and concerns about linguistic equity. In states like Tamil Nadu, anti-Hindi agitations of the 1960s left a deep imprint, shaping the political and cultural outlook for generations. In Maharashtra, the assertion of Marathi identity has always played a central role in political discourse. Any attempt to dilute this through what is seen as a "national" agenda often provokes strong emotional and political responses. The core concern in these regions is that Hindi, already dominant in the central Government and national media, is being imposed through educational policies that ignore local linguistic contexts. Critics argue that while students in non-Hindi-speaking states are expected to learn Hindi, there is no reciprocal encouragement for Hindi-speaking students to learn regional languages like Marathi, Tamil, or Kannada. This one-sided policy direction fosters a sense of marginalisation and cultural erosion. At its heart, this controversy is a reflection of India's enduring challenge: how to balance national integration with linguistic diversity.Language in India is more than a means of communication; it is an emblem of identity, history, and emotional belonging. The issue is not with learning Hindi per se, but with the manner in which it is introduced and the lack of choice it implies. Voluntary, interest-driven language learning is welcome. Coercive mandates, however, tend to backfire. Going forward, Maharashtra's decision to put the policy on hold and form an expert panel is a step in the right direction. It acknowledges the need for dialogue, consultation, and a broader consensus on something as sensitive as language education. India's strength lies in its linguistic diversity. Efforts to unify the country through language should celebrate that plurality rather than suppress it. As the panel led by Dr Jadhav begins its work, the hope is that it will recommend a policy that upholds the rights of every child to learn the language he wants.

# How extreme weather is undermining India's infrastructure and economy




From roads that melt in summer heat to power plants shutting down for lack of water, and telecom networks buckling under extreme weather stress, India's highways, railways, energy grids, ports, and defence posts are increasingly vulnerable to climate shocksClimate change isn't just about erratic rains, heatwaves, and extreme weather events leading to natural disasters; it's silently and actively wearing down the very backbone of our nation, impacting its infrastructure and consequently its economy in a very subtle manner. India's essential infrastructures — from the highways and railways to power grids, ports, airports, water systems, and telecom networks — are facing a growing crisis.As if in science fiction, railway tracks, originally designed to operate within a limited temperature range, are reported to be twisting like snakes in the extreme summer heat, and newly paved roads melt under one's feet. In 2023, extreme heatwaves saw railway tracks buckle and twist in places like Jharkhand's Dilwa station. Similar incidents were reported across several states, leading to the deployment of special monitoring teams, strict summer safety protocols, and even speed restrictions on vulnerable sections to prevent accidents. Our roads are suffering too. In April 2023, a brand-new 200-metre stretch of road in Surat, connecting the Chandra Shekhar Azad Bridge to Adajan Patiya, literally began to melt under scorching heat. This incident starkly highlighted how fragile Indian roads become if they are not made from climate-resilient materials and consider outdated temperature thresholds.Excessive rains bring a different set of problems. Rainwater seeps into tiny cracks developed due to extreme weather conditions creating potholes and, in severe cases, causing large road sections to collapse. Considering that over 60 per cent of goods and 85 per cent of people in India depend on road transport, such climate-induced damage is a huge threat. It impacts our safety, access to healthcare systems, the efficiency of supply chains for essential goods, and ultimately, the country's economic development. The power supply also feels the heat, quite literally. Hydropower, which makes up about 13 per cent of the country's energy, is at risk. Its reliance on steady river flows makes it vulnerable to erratic monsoons, landslides, and melting glaciers, all of which can disrupt power generation. Similarly, thermal power plants, which provide about 83 per cent of India's electricity, need massive amounts of water for cooling. This makes them incredibly vulnerable, impacts generation capacity and may trigger electricity shortfalls across critical regions. The Parli thermal power station in Maharashtra, crucial for its Marathwada region, has faced repeated shutdowns due to dangerously low reservoir levels. In March 2016, the 1,720 MW Raichur Thermal Power Station in Karnataka was also forced to shut several units amid severe water shortages. Between 2013 and 2016, 14 of India's 20 largest thermal utility firms had to suspend operations at various points due to insufficient water, causing an estimated loss of `9,100 crore. With soaring heatwaves, demand for electricity goes up pushing the power grids to their limits. Delhi's power demand in the summer of 2024 breached 8,300 megawatts — the highest ever recorded in the National Capital Territory — placing immense stress on the city's electrical infrastructure. The hot climate and stressed electrical infrastructure contribute to a sharp rise in electrical fires. The telecommunication systems are under pressure since the mobile towers, data centres, and internet cables are also at risk from floods, strong winds, and extreme heat. Data centres, needing cool environments, are at constant risk of overheating during heat waves, threatening service continuity. In addition to the civilian set-up, the defence infrastructures are also increasingly exposed to extreme weather conditions.On the coasts, cyclonic storms and coastal flooding impact the naval facilities. The Hudhud in 2014, for example, caused extensive damage to facilities on the eastern coast. In the Himalayas, Indian Army posts in high-altitude regions like Siachen and parts of Ladakh do face the impact of glacial retreat and unpredictable weather. Melting permafrost weakens foundations, while sudden avalanches and flash floods pose increasing risks to soldiers and supplies. In 2021, a glacier burst in Uttarakhand's Chamoli district destroyed bridges and roads critical to the region.The vulnerability of urban infrastructure to climate-change-related vagaries gets further increased due to unplanned constructions on wetlands, blocking of drains, paving of areas, and lack of infrastructure upgradation. In Bengaluru, for example, rainfall in September 2022 inundated major tech parks and upscale housing complexes, causing the requirement of an estimated `225 crore for repair to roads and buildings, and restoration of businesses. Bengaluru's IT sector suffered major disruptions, with productivity losses running into millions.Chennai's catastrophic floods in December 2015, which killed over 400 people and caused thousands of crores in property damage highlight the dangers of ignoring urban hydrology and the impact of climate change. Mumbai's vulnerability to flooding has been on public display almost every monsoon season with the July 2005 deluge etched in memory: 944 mm of rainfall in a single day, claiming over 1,000 lives. In 2023, parts of central and east Delhi went underwater, revealing that the capital's aged and often clogged drainage systems are easily overwhelmed by erratic rainfall. The Hyderabad flash floods of October 2020 were contributed by cloudbursts, delivering over 190 mm of rainfall in 24 hours.Over 70 people lost their lives, thousands were displaced, and property damage was estimated at over `8,000 crore. Again, the devastating impacts of Cyclone Amphan in 2020 and Cyclone Yaas in 2021 laid bare the fragility of its urban systems in the wake of extreme weather activities. While urban centres like Guwahati are witnessing repeated waterlogging and landslides; the 2013 Kedarnath disaster, floods in Srinagar in 2014, and the unusually heavy rains in 2019 in Patna with immense damages therefrom are a stark reminder of the urgent need to prioritise climate change preparedness.Insecurity over land and water is contributing to rising conflicts between communities, especially in regions where traditional resource-sharing systems are breaking down under environmental stress. The "climate-displaced" populations that comprise mostly poor people often lack legal protection and access to adequate compensation, exacerbating existing inequalities. Simultane ously, the burden on public institutions — healthcare, forestry, sanitation, disaster response, and policing — continues to grow, making it harder for the state to deliver services equitably. The conceptualisation of forests as a form of natural infrastructure is gaining increasing traction, emphasising their critical role in providing essential ecosystem services that directly parallel those traditionally associated with human-built systems.Much like engineered infrastructures, forests regulate hydrological cycles, contributing significantly to flood control through water retention and gradual release; and perform large-scale carbon sequestration, acting as vital sinks for atmospheric carbon dioxide. This perspective can facilitate a shift towards more sustainable planning and development practices that integrate natural capital alongside conventional infrastructure investments. Climate-proofing India's future has no alternative.The recurring incidences of damage to infrastructure relatable to climate change expose dangerous flaws in our infrastructure, much of which, built decades ago, simply wasn't designed for today's climate extremes. India needs a major shift in how it plans and develops. It must design for the future (i.e., build infrastructure that can withstand higher temperatures, heavier rains, and stronger storms); protect natural defences by restoring forests, lakes, wetlands, and green spaces; implement land-use regulations that consider climate risks; and prioritise funds for climate-resilient upgrades and advanced early warning systems.Simultaneously it must involve local communities in planning and disaster preparedness and empower them duly recognising their unique knowledge. Addressing the emergent challenges requires not just environmental action, but coordinated policy efforts across urban development, environment, forestry, health, and disaster management to ensure that climate resilience goes hand in hand with social justice and national cohesion. Climate change is no longer a distant threat; it's here, impacting every aspect of our lives. Addressing it isn't just an environmental issue; it's crucial for India's economic stability, social well-being, and national security. The time to act is now.

# From ancient kilns to smart city: The metamorphosis of Moradabad


Moradabad, formerly known as Chaupala and also called Rustam Nagar, is one of the largest industrial cities in western Uttar Pradesh. Nestled on the gentle banks of the Ramganga River, it has long drawn water for its kilns and workshops — its artisans skillfully transforming molten brass into heirloom pieces. Today, Moradabad's handicraft industry and artistic brass-ware jewelry are celebrated across continents, earning it the affectionate nickname "Pital Nagri," or Brass City. Moradabad sits 165 km east of New Delhi on NH 24 (now NH 9), a crucial highway bustling with trucks, buses, and aspirations heading towards Lucknow and beyond. For local entrepreneurs, NH 24 is more than just pavement; it represents a promise of timely deliveries and access to new market frontiers. Thanks to the Hapur–Moradabad six-laning project, which opened in March 2022, the travel time to the capital has already been reduced by almost 30 per cent. Proposed upgrades — a regional airport, a 60 m-wide ring road, and a 36 m industrial corridor — are poised to further weave Moradabad into India's economic tapestry.Under the Moradabad Master Plan 2031, city planners plot an ambitious trajectory for growth and inclusion. A mega-MSME park and handicraft village will unite designers, producers, and exporters beneath one roof — transforming scattered workshops into a cohesive campus. The brass industry powerhouse already hosts 30,000–40,000 units, and recent diversification into steel, aluminium, and iron goods has bolstered resilience when global demand fluctuates. Complementing this is an Industrial Logistics Park and Knowledge City — spaces where young engineers prototype new tools and entrepreneurs pitch digital solutions. The transport infrastructure projects will link the SEZ's 58 operational units directly to the city's industrial zone, leveraging NH-24's logistic advantages.Moradabad's civic landscape is undergoing a quiet renaissance under the Smart City initiative. High-definition CCTV cameras now pepper major junctions. Digital traffic signals adjust in real time to ease morning jams, and a user-friendly online grievance portal ensures that if a streetlight fails or a pothole appears, a single click sets local teams in motion. At the heart of it all, NH 24 serves as both backbone and barometer — its steady flow mirroring the city's rhythm.Riding this growth wave, enhanced accessibility and industrial spill have ignited a real-estate boom along the NH 24 corridor. In New Moradabad, young families now settle into gleaming apartment towers. Property values have surged by 15–20 per cent in recent years, driven as much by repeat homebuyers seeking community as by corporate leases for warehouses and office parks. Master-planned townships boast verdant green belts and clubhouses, while smaller enclaves celebrate Moradabad's heritage through brass-themed public art and bustling weekend bazaars. As infrastructure steadily reshapes the urban fabric of Moradabad, a quiet transformation is taking place, people are aligning their lifestyle choices with better-planned spaces and emerging corridors of opportunity. New Moradabad is becoming the city's most promising zone for both living and investment.Led by the Moradabad Development Authority (MDA) and prominent private developers, over 1,000 acres have been earmarked for integrated development, featuring residential complexes, commercial hubs, educational zones, and abundant green spaces.The appeal is affordable, yet backed by state-planned infrastructure and rising end-user demand, without the crowding of metros. Whether you're looking to build, invest, or settle, New Moradabad offers a rare combination: the calm of a growing city and the confidence of planned progress. It's not just a place on the map, it's a destination taking shape with purpose. Healthcare, too, is emerging from its traditional cocoon. By July 2025, Moradabad will host one of Uttar Pradesh's twelve advanced food and drug testing laboratories — an institution as vital to farmers and pharmacists as the kilns are to artisans.Here, grain samples and medicine vials undergo rigorous quality checks. The forthcoming Medicity promises tertiary-care specialties from cardiology suites to maternity wings for helping families once forced to travel hours for treatment. Many health care precincts, combining modern hospitals, specialty clinics (cardiology, oncology, orthopedics), including traditional wellness centers (Ayurveda, Yoga), are being established on the same campus. While diagnostic hubs and proposed medical colleges boost research. To meet the demands, there's a hospital boom — leading specialty chains and upgrades to the District Census Hospital along NH 24 reduce patient travel times, offering lower costs, private-room comforts, and green corridor transfers. Moradabad is steadily establishing itself as an educational, medical, and financial hub even for the smaller towns and rural belts that surround it. Financially, Moradabad's growing network of banks, fintech services, and MSME-friendly institutions support not just the city but all nearby regions without the need to travel to metro cities.Education and services form Moradabad's rising undercurrent. Technical institutes offer courses in metallurgy and design, with students learning both CAD software and traditional repoussé techniques. Concurrently, the services sector — IT support for export documentation, logistics consultancies, hospitality ventures — now employs a growing cohort of graduates. Afternoon chai discussions in college canteens often pivot from exam stress to startup dreams, reflecting a city where heritage and innovation converse at every corner.Moradabad's story is one of dynamic equilibrium: honoring ancestral skill even as highways widen, nurturing small-scale artisans even as mega-parks rise. Its strategic perch on NH 24 has unlocked opportunities across industrial, residential, healthcare, and educational sectors, while a clear Master Plan lays out milestones for the coming decades. In every clink of brass, every new road sign, and every skyline silhouette, you sense a city writing its next chapter — one that marries the warmth of handmade crafts with the pulse of modern ambition. Crafted in the spirit of Moradabad's artisans and the promise of NH 24, where every mile tells a story of heritage reborn and horizons expanded.

# Strategic realignment in a shifting world order



Against the backdrop of global instability, India is recalibrating its strategic posture. Anchored in a blend of realism, regional engagement, and democratic values, India's maritime vision is emerging as the mainstay of its foreign policyIn recent years, international politics has seen the rise of several popular yet complex terminologies — bandwagoning, strategic autonomy, plurilateralism, and epistemic communities. These concepts have grown in prominence alongside earlier ideological debates such as the "End of History" and the "Clash of Civilisations" that dominated post-Cold War discourse.As the global order continues to undergo sweeping changes, many once-stable doctrines now stand challenged, highlighting an enduring truth of international relations: change remains the only constant. Amid this flux, a notable evolution has emerged — the strengthening of strategic and democratic bonds between the United States and India, the world's oldest and largest democracies. While several global regions continue to simmer under conflict — West Asia and the Ukraine-Russia war being prime examples — India and the US have taken steps towards enhancing mutual cooperation in defence, trade, and global governance.In this environment, nations are urgently seeking robust strategic mechanisms to preserve sovereignty and national interest. The resurgence of offensive realism as a philosophical framework underscores this strategic recalibration. As great powers jostle for influence, the 19th-century maritime doctrine of Alfred Thayer Mahan — that control of the seas equates to global dominance — has resurfaced with striking relevance. Maritime security, therefore, has become the linchpin of modern geopolitics. Oceans are no longer viewed simply as trade routes but as strategic zones essential to regional stability, economic resilience, and defence readiness. Recognising this, India has been working to secure its maritime frontiers, particularly within the framework of its Neighbourhood First Policy and its vision of Security and Growth for All in the Region (SAGAR).These principles aim not only to foster regional collaboration but also to establish India as a stabilising maritime power in the Indian Ocean. One of the strongest manifestations of India's maritime strategy has been its deepening cooperation with countries like Mauritius. Recent Indo-Mauritius coordination exemplifies India's intent to build an integrated network of partnerships, especially in response to assertive moves by other regional powers. This includes countering China's growing influence through its Belt and Road Initiative (BRI), military bases such as the one in Djibouti, and the strategic encirclement of India via the "String of Pearls" doctrine. In response, India has forged closer security partnerships with countries in the Indian Ocean Region (IOR) such as Sri Lanka, Maldives, Seychelles, Bangladesh, and Mauritius. A coastal radar surveillance network has been established, alongside the Indian Ocean Region Information Fusion Centre (IFC-IOR), which shares real-time intelligence to enhance situational awareness. These steps ensure that India remains agile in detecting and responding to maritime threats. India's defence preparedness has also been fortified with procurements like the Indo-Russian BrahMos supersonic cruise missile and advanced components for its Air Force's MIG-29 jets. Parallelly, the Necklace of Diamonds strategy — India's response to China's "String of Pearls" — is bearing fruit through naval partnerships and infrastructural projects in Oman, Myanmar, Chabahar Port in Iran, and the Changi Naval Base in Singapore.Underpinning these efforts is India's Act East Policy, which seeks to reinforce economic, cultural, and strategic ties with East and Southeast Asian nations. Through an expanded network of ports, high-quality medical assistance, humanitarian relief, and joint patrolling initiatives, India is also working to build a resilient and secure Indo-Pacific architecture. Crucially, this strategic reorientation demands not just naval might but also consensus and diplomatic cohesion. India has led calls for a unified maritime policy across the IOR. The emphasis now lies in gathering all regional actors at a common table to forge cooperative responses to transnational challenges — ranging from piracy and drug trafficking to terrorism, cybercrime, and climate-induced threats. India's leadership in climate action and sustainable development has further bolstered its diplomatic credentials. The country has advocated for renewable energy cooperation and equitable access to technological resources among developing nations. These initiatives not only support the environmental resilience of small island nations but also reinforce India's role as a responsible global actor.India's trade volumes with its neighbouring nations have surged significantly in the last half-decade, reflecting the success of its regional engagement strategy. The bolstered economic ties are increasingly complemented by military-to-military cooperation and strategic dialogues, ensuring a multi-layered relationship that transcends transactional interests. In 2023, the Quad (comprising India, the US, Japan, and Australia) took a decisive step forward through the panel titled "The Quad Squad: Power and Purpose of the Polygon." Member nations reiterated their commitment to safeguarding the Pacific and Indian Ocean regions. The Quad's focus on maritime security, resilient infrastructure, and capacity-building for smaller nations aligns perfectly with India's SAGAR doctrine.This initiative also strengthens the Indian Ocean Rim Association (IORA), where India's growing leadership continues to receive global acknowledgement. Looking ahead, there's a growing consensus on the need for a multi-tiered strategic mechanism to safeguard maritime trade routes, tackle piracy, and counter emerging threats such as smuggling, cyberattacks, and transnational terrorism. Creating resilient alliances that can jointly withstand the impact of such challenges will remain central to India's foreign policy calculus. This collaborative spirit is not merely a reflection of geopolitical necessity — it is also rooted in India's cultural philosophy of Vasudhaiva Kutumbakam, the world as one family. The idea is not just to defend borders but to co-develop strategies that promote shared prosperity, regional equity, and timely support during crises. In conclusion, India's maritime and strategic vision is undergoing a significant transformation — blending realism with regional empathy and diplomatic foresight. From countering China's BRI to building strategic depth through its Necklace of Diamonds, India is carving out a stable and inclusive maritime architecture.By integrating security, economic, and environmental priorities, India offers a roadmap that blends traditional wisdom with modern statecraft.The coming years will be crucial. The success of India's strategy lies in its ability to ensure that new geopolitical frameworks are inclusive, robust, and adaptable to the fast-evolving international order. This approach will not only preserve regional peace and prosperity but will also project India as a pivotal force in shaping the contours of 21st-century global diplomacy.







# కెప్టెన్‌గా రిషబ్ పంత్: జట్టు నుంచి గిల్ ఔట్



భారత క్రికెట్ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. దక్షిణాఫ్రికాతో జరగబోయే రెండో టెస్ట్ మ్యాచ్‌కు ముందు టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా జట్టు నుంచి వైదొలిగాడు. నవంబర్ 22(శుక్రవారం) నుంచి గౌహతి వేదికగా టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ గౌహతి నుంచి ముంబైకి పయనమయ్యాడు. గిల్ నవంబర్ 19నే జట్టుతో చేరినా నవంబర్ 20న ప్రాక్టీస్‌కు మాత్రం హాజరు కాలేదు. ఈ క్రమంలో గిల్ స్థానంలో జట్టు బాధ్యతలను రిషబ్ పంత్ స్వీకరించనున్నాడు.టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదికల ప్రకారం.. శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం ముంబైలో రెండు నుంచి మూడు రోజులు విశ్రాంతి తీసుకుని, ఆ తర్వాత ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ దినషా పర్దివాలా నుంచి మెడ నొప్పికి సంబంధించి ప్రత్యేక సలహా తీసుకోనున్నాడు.కోల్‌కతాలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లోనే గిల్‌కు గాయమైంది.మ్యాచ్ రెండవ రోజున బ్యాటింగ్‌కు వచ్చిన వెంటనే, కొన్ని బంతులు ఎదుర్కొన్న తర్వాత మెడలో తీవ్రమైన అసౌకర్యాన్ని అనుభవించాడు. ఫిజియో వచ్చి పరీక్షించిన తర్వాత, అతను రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాల్సి వచ్చింది. గాయం తీవ్రత దృష్ట్యా, అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ మ్యాచ్‌లో అతను మళ్లీ ఆడలేదు. జట్టుతో కలిసి గువహాటి వచ్చినా, చివరకు రెండో టెస్ట్‌కు దూరమయ్యాడు.శుభ్‌మన్ గిల్ దూరమవడంతో అతని స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ జట్టు కెప్టెన్సీని చేపట్టనున్నారు. అయితే ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంపిక చేయడంలో గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టు మేనేజ్‌మెంట్‌కు కొన్ని ముఖ్యమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో సాయి సుదర్శన్ లేదా నితీష్ కుమార్ రెడ్డిలలో ఒకరికి అవకాశం దక్కవచ్చు. అదనపు స్పిన్నర్ అక్షర్ పటేల్‌ను బెంచ్‌కే పరిమితం చేసే అవకాశం ఉంది. మ్యాచ్‌కు ముందు జరిగిన నెట్ ప్రాక్టీస్‌లో కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ మాత్రమే పాల్గొన్నారు.గిల్ తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకుని టెస్ట్‌లో ఆడాలనుకున్నప్పటికీ, జట్టు యాజమాన్యం అతని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎటువంటి రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా లేదు. దక్షిణాఫ్రికాతో భారత జట్టు నవంబర్ 29 నుంచి వన్డే సిరీస్ కూడా ఆడాల్సి ఉంది. అయితే గిల్ ప్రస్తుతం మెడ నొప్పితో బాధపడుతున్నందున, ఆ వన్డే సిరీస్‌లో అతను పాల్గొంటాడా లేదా అనే విషయంపై ఇంకా అధికారికంగా ఎటువంటి స్పష్టత లేదు.

# 211 బంతుల్లో 44 సిక్సర్లు, 466 పరుగులు!: వైభవ్ సూర్యవంశీ విధ్వంసం!

ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025 టోర్నమెంట్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 14 ఏళ్ల వయస్సులోనే యూఏఈపై సెంచరీ చేసి వరల్డ్ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు సెమీ ఫైనల్లో బంగ్లాదేశ్‌పై మరో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడి జట్టును ఫైనల్‌కు చేర్చాలని పట్టుదలతో ఉన్నాడు. ఇప్పటివరకు ఆడిన 11 టీ20 మ్యాచ్‌లలోనే వైభవ్ ఏకంగా 466 పరుగులు చేశాడు.ఈ టోర్నీలో మొదటి మ్యాచ్‌లోనే మెరుపు ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన వైభవ్.. శుక్రవారం సెమీస్ మ్యాచ్‌కు దిగుతున్న సందర్భంగా అందరి దృష్టి అతనిపైనే ఉంది. బంగ్లాదేశ్ జట్టుతో జరిగే ఈ కీలక మ్యాచ్‌లో ఈ 14 ఏళ్ల యువ బ్యాటర్ రాణించడం చాలా అవసరం. గత రెండు మ్యాచ్‌లలో వైభవ్ సూర్యవంశీ ఆశించినంత భారీ స్కోరు చేయలేకపోయాడు. అయితే టీ20 ఫార్మాట్‌లో అద్భుతంగా ఆరంభం చేసిన వైభవ్ ఇప్పటికే తన బ్యాట్ నుంచి 44 సిక్సర్లు బాదాడు.భారత క్రికెట్ అభిమానులు నేడు మధ్యాహ్నం జరగనున్న ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ సెమీ-ఫైనల్ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వైభవ్ సూర్యవంశీ మొదటిసారిగా ఒక నాకౌట్ మ్యాచ్ ఆడబోతున్నాడు. పాకిస్తాన్, ఒమన్‌లపై రాణించలేకపోవడం వైభవ్‌ను కలచివేసి ఉంటుంది. కావున సెమీఫైనల్లో బంగ్లాదేశ్ జట్టుపై తనదైన ముద్ర వేయాలని వైభవ్ భావిస్తున్నాడు. ఇండియా-ఏ జట్టు ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ సెమీ ఫైనల్ మ్యాచ్‌ను శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు బంగ్లాదేశ్-ఏ జట్టుతో ఆడనుంది.వైభవ్ సూర్యవంశీ ఆటతీరు చాలా ప్రత్యేకంగా ఉంటుంది. వైభవ్ క్రీజులో నిలబడితే మ్యాచ్ ఏకపక్షంగా మారిపోతుంది. టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌లో యూఏఈపై వైభవ్ కేవలం 32 బంతుల్లోనే శతకాన్ని బాదాడు. వైభవ్ 342 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ.. 42 బంతుల్లో 11 ఫోర్లు, 15 సిక్సర్ల సాయంతో 144 పరుగులు చేసి మ్యాచ్ గమనాన్ని మార్చేశాడు. అయితే ఆ తర్వాత అతను పాకిస్తాన్‌పై 45 పరుగులు, ఒమన్‌పై కేవలం 12 పరుగులు మాత్రమే చేయగలిగాడు.వైభవ్ సూర్యవంశీ తన టీ20 కెరీర్‌లో ఇప్పటివరకు కేవలం 11 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఈ కొద్ది మ్యాచ్‌లలోనే అతని బ్యాట్ నుంచి 44 సిక్సర్లు, 36 ఫోర్లు వచ్చాయి. వైభవ్ ఎదుర్కొన్న మొత్తం 211 బంతుల్లో 466 పరుగులు ఉన్నాయి.ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ 220.85 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తాడు, ఇది అతన్ని అత్యంత డేంజరస్ బ్యాటర్‌గా నిరూపిస్తుంది.ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌లో యూఏఈపై శతకంతో టీ20 క్రికెట్‌లో రెండు సెంచరీలు చేసిన అతి చిన్న వయస్కుడైన బ్యాటర్‌గా వైభవ్ సూర్యవంశీ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఈ రికార్డు గతంలో ఫ్రాన్స్‌కు చెందిన గుస్తావ్ మెక్‌కాన్ పేరిట (18 ఏళ్లు, 280 రోజులు) ఉండగా, వైభవ్ సూర్యవంశీ కేవలం 14 ఏళ్ల 232 రోజుల్లోనే ఈ ఘనత సాధించాడు.

# మూవీ రివ్యూ : రాజు వెడ్స్ రాంబాయి




**నటీనటులు: అఖిల్ ఉడ్డెమారి-తేజస్వి రావు- చైతు జొన్నలగడ్డ- శివాజీ రాజా- అనిత చౌదరి- కవిత శ్రీరంగం తదితరులు**
**సంగీతం: సురేష్ బొబ్బిలి**
**ఛాయాగ్రహణం: వాజిద్ బేగ్**
**నిర్మాతలు: వేణు ఉడుగుల-రాహుల్ మోపిదేవి**
**రచన-దర్శకత్వం: సాయిలు కాంపాటి**

**'లిటిల్ హార్ట్స్'తో ఈ ఏడాది చిన్న సినిమాల్లో అతి పెద్ద విజయాన్ని అందుకున్న ఈటీవీ విన్ సంస్థ.. ఇప్పుడు 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని ట్రైలర్ చూస్తే పల్లెటూరి నేపథ్యంలో ఒక స్వచ్ఛమైన ప్రేమకథను అందించే ప్రయత్నం చేసినట్లు అనిపించింది. కొత్త దర్శకుడు సాయిలు రూపొందించిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:** రాజు (అఖిల్ ఉద్దేమరి) ఖమ్మం జిల్లాలోని ఇల్లందు అనే ఊరిలో బ్యాండ్ కొట్టుకుని బతికే కుర్రాడు. అతను యుక్త వయసులోకి వచ్చినప్పటి నుంచే తన ఊరికే చెందిన రాంబాయి (తేజస్వి రావు)ను ప్రేమిస్తుంటాడు. తర్వాత రాంబాయి కూడా అతణ్ని ప్రేమిస్తుంది. చాటుమాటుగా ప్రేమించుకుంటున్న ఈ ఇద్దరి గురించి ఊరంతా తెలిసిపోతుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో కాంపౌండర్ గా పని చేసే రాంబాయి తండ్రి వెంకన్న (చైతు జొన్నలగడ్డ)కు తన కూతురిని ప్రభుత్వ ఉద్యోగం ఉన్న వాడికే ఇచ్చి పెళ్లి చేయాలని ఉంటుంది. తన అభీష్టానికి వ్యతిరేకంగా తన కూతురు.. వేరే కులానికి చెందిన బ్యాండ్ కొట్టుకునే కుర్రాడిని ప్రేమించడంతో వెంకన్న వీరి పెళ్లికి అంగీకరించడు. అదే సమయంలో రాజు.. రాంబాయిని విడిచిపెట్టడానికి ఇష్టపడడు. ఇద్దరి మధ్యలో రాంబాయి నలిగిపోతుంది. మరి చివరికి తన జీవితం ఏమైంది.. రాజును పెళ్లాడిందా లేదా.. వీరి కథకు ముగింపు ఏంటి.. అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:** "తెలుగు ప్రేక్షకులు విషాదాంతాలు చూడరు".. "మన వాళ్లు హార్డ్ హిట్టింగ్ కథలను ఒప్పుకోరు".. "మనసులను ఛిద్రం చేసే సన్నివేశాలను.. మలుపులను తట్టుకోలేరు".. ఇలాంటి అభిప్రాయాలు చాలా బలంగా నాటుకుపోయాయి చాలా ఏళ్ల పాటు. అందుకే గౌతమ్ మేనన్ తమిళంలో తెరకెక్కించిన 'విన్నైతాండి వరువాయ'లో హీరో హీరోయిన్లను విడదీసి.. తెలుగులో అదే కథతో తెరకెక్కించిన 'ఏం మాయ చేసావె'లో మాత్రం ప్రేమికుల జంటను కలిపేశాడు. కానీ 'ఏమాయ చేసావె' కంటే ముందే తమిళం నుంచి వచ్చిన '7/జి బృందావన కాలనీ'.. 'ప్రేమిస్తే' లాంటి హార్డ్ హిట్టింగ్ సినిమాలను ఆదరించిన ఘనత తెలుగు ప్రేక్షకుల సొంతం. ఇక గత దశాబ్ద కాలంలో అయితే కుమారి 21 ఎఫ్.. ఉప్పెన.. ఆర్ఎక్స్ 100.. బేబీ.. లాంటి షాకింగ్ ట్విస్టులున్న సినిమాలకు బ్రహ్మరథం పట్టారు మన ఆడియన్స్. అందుకే 'రాజు వెడ్స్ రాంబాయి' టీం సైతం ధైర్యంగా అడుగు వేసింది. ఒక పల్లెటూరిలో సంచలనం రేపి.. అలాగే మరుగున పడిపోయిన ఒక కథను కొత్త దర్శకుడు సాయిలు తెరపైకి తీసుకొచ్చాడు. ఈ కథ విన్న ఎవ్వరికైనా మనసు ఛిద్రం అయిపోవడం ఖాయం. అదే సమయంలో ఇలాంటి కథను తెరపైకి తీసుకొస్తే ప్రేక్షకులు జీర్ణించుకోగలరా అనే సందేహం కలగడమూ సహజం. కానీ మారిన తెలుగు ప్రేక్షకుల అభిరుచి దృష్ట్యా దర్శకుడి ఆలోచనకు చాలామంది అండగా నిలిచారు. ఈ కథ తెరపైకి వచ్చింది. ఐతే ఇలాంటి మలుపులు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.. సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లడానికి ఉపయోగపడతాయి కానీ.. వాటి మీదే మొత్తం భారం మోపితే మాత్రం కష్టమవుతుంది. 'రాజు వెడ్స్ రాంబాయి'లో అదే సమస్యగా మారింది. రెండుంబావు గంటల్లో అక్కడక్కడా కొన్ని మంచి మూమెంట్స్ ఉన్నప్పటికీ.. ప్రధానంగా క్లైమాక్సునే ఎక్కువ నమ్ముకోవడంతో కథనం పలుచబడింది.

తనకు సినిమా లాంగ్వేజ్ ఏమీ తెలియదని.. తాను ఒక ఊరి వాడినని.. ఒక ఊరి కథను ఎలా చెప్పాలో మాత్రం తెలుసని అన్నాడు 'రాజు వెడ్స్ రాంబాయి' దర్శకుడు సాయిలు. నిజంగానే ఊరి కథను.. పాత్రను సిన్సియర్ గా చూపించే ప్రయత్నం చేశాడు. 2010 కాలంలో నడిచే ఈ కథను అప్పటి పరిస్థితులకు తగ్గట్లు.. దర్శకుడు తాను ఏం చూశాడో అదే తీయడానికి ప్రయత్నించినట్లు అనిపిస్తుంది. ఆ సమయంలో యువతగా ఉన్న వాళ్లు ఈ కథకు బాగా కనెక్ట్ అవుతారు. అప్పట్లో లవర్స్.. వాళ్ల ఫ్రెండ్స్ ఎలా ఉండేవాళ్లు అన్నది ఇందులో బాగా చూపించారు. హీరో హీరోయిన్ల మధ్య గిల్లి కజ్జాల నేపథ్యంలో సన్నివేశాలను బాగా తీశారు. హీరో ఫ్రెండు పాత్రతో వినోదాన్ని కూడా బాగానే పండించారు. ప్రథమార్ధం చాలా వరకు సరదాగా సాగిపోతూ టైంపాస్ చేయిస్తుంది. కానీ ఇంటర్వెల్ ముందు హీరో తండ్రి మరణంతో కథ మలుపు తిరిగాక సినిమా సీరియస్ టర్న్ తీసుకుంటుంది. చైతూ జొన్నలగడ్డ చేసిన వెంకన్న పాత్ర మీదే ద్వితీయార్ధమంతా నడుస్తుంది. ఆ క్యారెక్టర్ విపరీత ప్రవర్తన కొన్ని సీన్లలో అతిగా అనిపించినా.. అది బాగానే ప్రేక్షకుల అటెన్షన్ రాబడుతుంది.

ఐతే హీరోయిన్.. హీరోకి-తండ్రికి మధ్య నలిగిపోయే సన్నివేశాలు ఒకింత శ్రుతి మించినట్లు అనిపిస్తాయి. ఒక దశ దాటాక సన్నివేశాలు సాగతీతగా తోస్తాయి. కథ ఎంతకీ తెగనట్లు అనిపిస్తుంది. పతాక సన్నివేశాల్లో మనసులను ఛిద్రం చేసేలా ఏదో జరగబోతోందన్న అంచనా ప్రేక్షకుడికి ముందే వచ్చేస్తుంది. ఐతే హీరో హీరోయిన్లలో ఎవరో ఒకరిని చంపేయడం అన్నది ఎన్నో సినిమాల్లో చూసిందే. అదే చేసి ఉంటే ఈ సినిమా ప్రత్యేకత ఏమీ ఉండేది కాదు. ఇంతకుముందెన్నడూ చూడనిది ఏదో చూపించబోతున్నారనే అంచనాకు తగ్గట్లే జీర్ణించుకోలేని ట్విస్ట్ ఉంటుంది పతాక ఘట్టంలో. దాన్ని ఎవరెలా తీసుకుంటారన్నది అంచనా వేయడం కష్టమే. 'ఉప్పెన' లాగే ఇదొక అరుదైన క్లైమాక్స్ అని చెప్పొచ్చు. అది ప్రేక్షకులను కదిలిస్తుంది. బాగా డిస్టర్బ్ చేస్తుంది కూడా. ఐతే ఇక్కడ పోలికగా చెప్పుకొన్న 'ఉప్పెన'లో క్లైమాక్స్ కంటే ముందు సినిమాలో ఎన్నో ఆకర్షణలుంటాయి. ఆ స్థాయి ఎట్రాక్షన్ ఇందులో లేదు. పల్లెటూరి నేపథ్యంలో కొన్ని చక్కటి సీన్లు.. అక్కడక్కడా కామెడీ.. హీరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ.. చక్కటి సంగీతం.. క్లైమాక్స్ ట్విస్టుతో 'రాజు వెడ్స్ రాంబాయి'కి పాస్ మార్కులైతే పడిపోతాయి. ఒకసారి చూడ్డానికి ఢోకా లేని సినిమానే ఇది. అంతకుమించి ఎక్కువ అంచనాలు పెట్టుకోకపోవడం మంచిది.

**నటీనటులు:** 'రాజు వెడ్స్ రాంబాయి'లో చాలా వరకు కొత్త నటీనటులే ముఖ్య పాత్రలను పోషించారు. లీడ్ రోల్స్ చేసిన అఖిల్-తేజస్వి పోటీ పడి నటించారు. రాజు సహజంగా తన పాత్రను చేసుకుపోయాడు. తనలో పల్లెటూరి కుర్రాళ్లను చూసుకుంటాం. కొన్ని చోట్ల మాత్రం తన నటన హద్దులు దాటినట్లు అనిపిస్తుంది. తేజస్వి రావు మాత్రం చిన్న వంక కూడా పెట్టడానికి వీల్లేనట్లుగా నటించింది. తన లుక్.. హావభావాలు.. నటన అన్నీ కూడా రాంబాయి పాత్రకు సరిగ్గా కుదిరాయి. తన ఎమోషన్లతో ప్రేక్షకుడు బాగా కనెక్ట్ అవుతాడు. వెంకన్న పాత్రలో అవిటివాడిగా చైతూ జొన్నలగడ్డ బలమైన ఇంపాక్ట్ వేశాడు. ఈ పాత్రకు ఇచ్చిన హైప్ ఎక్కువేమీ కాదు అనిపిస్తుంది. మంగపతి తర్వాత ఆ స్థాయిలో ఆ క్యారెక్టర్ గుర్తుంటుందనడంలో అతిశయోక్తి ఏమీ లేదు. శివాజీ రాజా.. అనిత చౌదరి.. మిగిలిన నటీనటులు వారి వారి పాత్రల్లో బాగానే చేశారు. రాజు ఫ్రెండ్ డాంబర్ గా చేసిన కొత్త నటుడు బాగా నవ్వించాడు. అతడికి భవిష్యత్తుంది.

**సాంకేతిక వర్గం:** చిన్న సినిమా అయినా 'రాజు వెడ్స్ రాంబాయి'లో సాంకేతిక విభాగాలు మంచి పనితనమే చూపించాయి. వాజిద్ బేగ్ పల్లెటూరి వాతావరణాన్ని బాగా చూపించాడు. విజువల్స్ అందంగా సాగాయి. ప్రధాన పాత్రధారుల ఎమోషన్లను బాగా క్యాప్చర్ చేశాడు కెమెరామన్ వాజిద్ బేగ్. సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి సినిమాకు తెర వెనుక హీరో అని చెప్పొచ్చు. 'రాంబాయి నీ మీద నాకు..' పాట ఈ సినిమాలో అతి పెద్ద హైలైట్. సురేష్ నేపథ్య సంగీతం కూడా సినిమాకు పెద్ద బలంగా నిలిచింది. చాలా సన్నివేశాలను అతను బీజీఎంతో పైకి లేపాడు. ఎడిటింగ్ ఇంకొంచెం షార్ప్ గా ఉండాల్సింది. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. దర్శకుడికి ఒక హార్డ్ హిట్టింగ్ రియల్ స్టోరీ దొరికింది. ఆ పాయింట్ వరకు అతను బలంగానే చెప్పాడు. పల్లెటూరి మనుషులను.. అక్కడి పరిస్థితుల నేపథ్యంలో ఒక ప్రేమకథను సహజంగా చెప్పే ప్రయత్నం చేశాడు. కథనం ఎగుడుదిగుడుగా సాగినప్పటికీ.. కొన్ని మెరుపుల వల్ల 'రాజు వెడ్స్ రాంబాయి' ఎంగేజింగ్ గానే అనిపిస్తుంది.

# రామ్ ఎనర్జీపై భాగ్య శ్రీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్..!



ఎనర్జిటిక్ స్టార్ రామ్, భాగ్య శ్రీ బోర్స్ కాంబినేషన్ లో వస్తున్న సినిమా ఆంధ్రా కింగ్ తాలూకా. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను మహేష్ బాబు పి డైరెక్ట్ చేశాడు. ఈ నెల 27న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కూడా ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తున్నారు. సినిమాలో ఆయన రోల్ కూడా అదిరిపోతుందని టాక్. ఇక సినిమా ప్రమోషన్స్ లో భాగంగా హీరోయిన్ భాగ్య శ్రీ బోర్స్ ఆంధ్రా కింగ్ తాలూకా వర్కింగ్ ఎక్స్ పీరియన్స్ ఇంకా సినిమా హీరో రామ్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది.సినిమా గురించి భాగ్య శ్రీ మాట్లాడుతూ.. ఈ సినిమాలో లవ్ స్టోరీ చాలా బాగుంటుందని అన్నారు. ఎమోషన్స్ అందరికీ ఆకట్టుకుంటాయని భాగ్య శ్రీ బోర్స్ చెప్పారు. ఈ సినిమాలో తానొక కాలేజ్ గోయింగ్ అమ్మాయిగా కనిపిస్తాను. రామ్ తో ప్రేమలో పడే కథ ఇది అని అన్నారు. ఇక రామ్ ఎనర్జీ గురించి చెబుతూ ఆయన ఎనర్జిటిక్ యాక్టర్, ఆయన ఎనర్జీని మ్యాచ్ చేయడం కష్టం. సినిమాలో లవ్ సీన్స్, డైలాగ్స్ చాలా బాగుంటాయని అన్నారు.ఈ సినిమా ఫ్యాన్స్ ఎమోషన్స్ గురించి చెబుతుంది. డైరెక్టర్ మహేష్ ఎంతో అద్భుతంగా ఈ సినిమా రాసుకున్నారని అన్నారు. ఇక నిర్మాత మైత్రి మూవీ మేకర్స్ సినిమాపై ఉన్న ప్యాషన్ తో పాటు ఆడియన్స్ కి ఒక మంచి సినిమా అనుభవం ఇవ్వాలని చూస్తున్నారని భాగ్య శ్రీ చెప్పారు.టాలీవుడ్ కి మిస్టర్ బచ్చన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన భాగ్య శ్రీ బోర్స్ కెరీర్ లో ఇప్పటివరకు ఒక సూపర్ హిట్ కొట్టలేదు. రీసెంట్ గా కాంత సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డా కూడా ఆ సినిమా కూడా కమర్షియల్ సక్సెస్ అందుకోలేదు. ఐతే ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో మాత్రం భాగ్య శ్రీ పక్కా హిట్ కొట్టేస్తాననే నమ్మకంగా చెబుతుంది. ఆల్రెడీ ఆంధ్రా కింగ్ తాలూకా ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ప్రమోషన్స్ లో కూడా ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుందివివేక్ మెర్విన్ ఇచ్చిన సాంగ్స్ కూడా హిట్ అయ్యాయి కాబట్టి రామ్ భాగ్య శ్రీ కలిసి చేసిన ఆంధ్రా కింగ్ ఆడియన్స్ ని నిజంగానే ఆకట్టుకుంటుందా లేదా అన్నది చూడాలి. భాగ్య శ్రీ మాత్రమే కాదు రామ్ కూడా ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని చూస్తున్నాడు. వరుస ఫ్లాపులతో కెరీర్ బ్యాడ్ ఫేజ్ కొనసాగిస్తున్న రామ్ ఆంధ్రా కింగ్ తో ఫ్యాన్స్ ని మెప్పించాలని చూస్తున్నాడు. భాగ్య శ్రీకి కూడా ఈ సినిమా బెస్ట్ హోప్ గా మారింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM